కరీంనగర్ సూర్య

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 31 డిసెంబర్ 2023 | 13పేజీలు




# కొండగట్టు క్షేత్రంలో ప్రసాదం రేట్లు పెంపు

**సూర్య మల్యాల**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి  దేవస్థానం లో లడ్డు పులిహోర ప్రసాదాలరేట్లు పెంచుతున్నట్టు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు లడ్డు ప్రసాదం ప్రస్తుతంరూ. 20 కాగా రూ. 25 పులిహోర రూ. 15 నుంచిరూ. 20 పెంచినట్టు ఆలయ అధికారులు తెలిపారు ఈ రేట్లు జనవరి 1 నుంచి అమల్లోకి వస్తాయన్నారు పెంచిన రెట్లు దృష్టిలో ఉంచుకొనిభక్తులు సహకరించగలరని కోరారు.

## కస్టమ్ మిల్లింగ్ వేగవంతంగా

# జరిగేలా పకడ్బంది చర్యలు చేపట్టాలి

### - రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి





**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రైస్ మిల్లులకు సీఎంఆర్ కింద కేటాయించిన ధాన్యాన్ని త్వరితగతిన మిల్లింగ్ జరిపి నిర్దిష్ట మేరకు ఎఫ్.సి.ఐ కు బియ్యం నిల్వలు చేరవేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. శనివారం పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్.చౌహన్ తో కలిసి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో సీ.ఎం.ఆర్ లక్ష్య సాధనపై సమీక్ష జరిపారు.  ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, జిల్లాల వారీగా పెండింగ్ లో ఉన్న మిల్లింగ్ కోటా నిల్వలను ప్రస్తావిస్తూ, ఈ నెల 31 నాటితో ఎఫ్.సి.ఐ కి బియ్యం నిల్వలు చేరవేయాల్సిన గడువు పూర్తవుతోందని, దీనిని దృష్టిలో పెట్టుకుని సాధ్యమైనంత త్వరగా మిల్లింగ్ ను పూర్తి చేయించి బియ్యం నిల్వలు భారత ఆహార సంస్థకు చేరవేసేలా (మిగతా 2లో)

## రసకందాయంగా

# జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ అవిశ్వాసం

### – తక్కల్లపల్లి రాజేశ్వర రావు వైపే మొగ్గు అంటూ తీర్మానం

### – ఎమ్మెల్యే తో కలిసి జిల్లా కలెక్టర్ కు 23 మంది కౌన్సిలర్ల వినతి

## మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాసం అంటూ కాంగ్రెస్  హైడ్రామా

### – హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ అవిశ్వాస కథ రసకందాయంగా సాగుతుంది. శుక్రవారం  పొన గంటి మల్లయ్య ఇచ్చిన అవిశ్వాస తీర్మానం నోటీసు ను పరిగణ నలోకి తీసుకోవద్దని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డితో కలిసి 23 మంది కౌన్సిలర్ల జిల్లా కలెక్టర్‌ను కోరారు. తాము చైర్మన్ తక్కల్లపల్లి (మిగతా 2లో)



# అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారంటీలు

### - ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సూర్య - సుల్తానాబాద్:**

అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శనివారం మండలంలోని రేగడి మద్దికుంట గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలలో సోనియా గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదే శాల మేరకు ప్రజల వద్దకే వచ్చి ప్రజాపాలన ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నామని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారంటీలను పక్కాగా అమలు చేస్తామని, (మిగతా 2లో)



# విద్యుత్ కొరత రాకుండా బొగ్గు ఉత్పత్తి చేయండి

### – రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలి

### – ఒడిశా నైనీ బొగ్గు బ్లాక్ ను ప్రారంభించేందుకు ఫోకస్ పెట్టండి

### – రాష్ట్ర సచివాలయంలో సింగరేణిలోని అన్ని విభాగాల అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష

**సూర్య, సెంటినరీ కాలనీ**



వేసవిలో విద్యుత్ కొరత రాకుండా రాష్ట్రంలో అన్ని థర్మల్ కేంద్రాలకు, ఇతర రాష్ట్రాల్లోని థర్మల్ కేంద్రాలకు బొగ్గును నిరంతరాయంగా ఉత్పత్తి చేసి రవాణా చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో సింగరేణి లోని అన్ని విభాగాలపై సమగ్రంగా ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. సింగరేణి ఉపరితల భూగర్భ గనులు మరియు నూతన ప్రాజెక్టులు, సింగరేణి థర్మల్ ప్రాజెక్టు మరియు సోలార్ ప్రాజెక్టులు, మిషనరీ వినియోగం, బొగ్గు మార్కెటింగ్, రవాణా పై ఆయా విభాగాల డైరెక్టర్ల ద్వారా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలు తెలుసుకున్నారు. అలాగే సంస్థ ఆర్థిక స్థితిగతులు, ఉద్యోగ కల్పన, కార్మిక సంక్షేమం, సీఎస్ఆర్ నిధుల కేటాయింపు తదితర అంశాల పైన సమీక్షించారు. 2023- 24 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు ఇప్పటి వరకు సాధించిన ప్రగతి గురించి అధికారులు వివరించారు. తెలంగాణలో (మిగతా 2లో)

# అప్పులు, అవినీతి అక్రమాలంటూ కాంగ్రెస్ ఐదేండ్ల పొద్దు గడపోద్దు

## -బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుగ్గిల్లపు రమేష్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



గత బిఆర్ఎస్ ప్రభుత్వం పథకాల పేరిట ప్రజలను మభ్యపెట్టి , గుస పెట్టిందని సంక్షేమ పథకాల అమలులోవిఫలమైందని , ప్రజా ప్రతినిధులు మొదలుకొని అధికారుల వరకు ఇష్టానుసారంగా వ్యవహరించడంతో అర్హులకు నాటి బీఆర్ఎస్ సర్కార్ లో తీవ్ర అన్యాయం జరిగిందని , ఇష్టానుసారంగా , ఒంటెద్దు పోకడలతో పాలించిన బిఆర్ఎస్ నీ కడుపు మండిన ప్రజానీకం ఇంటికి సాగనంపారని, కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని , ప్రజల ఆశలను మమ్ము చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, కరీంనగర్ మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిలపు రమేష్ అన్నారు. శనివారం నగరంలోని గీతా భవన్ హెూటల్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వ అవినీతి అక్రమాలు అప్పులని ఐదేళ్లు పొద్దు గడపకుండా పాలనపై , ప్రజా సంక్షేమం అభివృద్ధి పై దృష్టి సారించాలన్నారు . ముఖ్యంగా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు స్కీం ల అమలు గందరగోళంగా ఉందని , నియమ నిబంధనలు విధివిధానాల్లో అనేక అంశాలపై అనుమానాలు ఉన్నాయన్నారు. .గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి ఇందిరమ్మ ఇండ్లు అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్నాయని వాటిని పూర్తి చేసేందుకు నిధులు కేటాయించాలని కోరారు . 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ బిల్లుల కోసం గృహ జ్యోతి పథకం ఏ విధంగా అమలు చేస్తారు.? అద్దెకు ఉంటున్న వారి కుటుంబాలకు ఎలా వర్తింప చేస్తారో స్పష్టం చేయాలన్నారు. చేయూత పథకం ద్వారా అర్హులైన అందరికీ పెన్షన్లు అందించాలన్నారు. ఆరు గ్యారెంటీ పథకాల పై జరగబోయే ఎన్నికల కోసమే కాంగ్రెస్ పార్టీ హడావిడి చేస్తుందని , ప్రజలను అయోమయానికి గురి చేస్తుందన్నారు . పేద మధ్యతరగతి ప్రజలను మభ్యపెట్టి మోసం చేయాలని చూస్తే బిఆర్ఎస్ కు పట్టిన గతే కాంగ్రెస్కు పడుతుందని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు స్కీం లపై ప్రజల పక్షాన బిజెపి నిరంతర పోరాటం చేస్తుందని, అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాజేంద్రప్రసాద్ , జిల్లా కార్యదర్శి రాపర్తి ప్రసాద్ , కార్పొరేటర్ దురిశెట్టి అనుప్ , కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యుడు , జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, గాజే రమేష్, మీడియా కన్వీనర్ కటకం లోకేష్ , ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి, ఏన్నం ప్రకాష్ , బండ రమణారెడ్డి నాగసముద్రం ప్రవీణ్ , పాదం శివరాజ్ , పొన్నాల రాము, తోట అనిల్, వాసు తదితరులు పాల్గొన్నారు.



## కొలిమికుంటలో ప్రజా పాలనకు విశేష స్పందన

**సూర్య, చొప్పదండి**

కొలిమికుంట గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం అభయహస్తం ప్రజా పాలన గ్రామ సభ తాల్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్ అధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ చిలుక రవీందర్ పాల్గొని ప్రజా పాలన దరఖస్తులు తీసుకున్నారు.ఈ రోజు అరు గ్యారింటిల కోసం 400 మంది దరఖాస్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తోట కోటేష్ , ఉప సర్పంచ్ సత్తు తిరుపతి తహశీల్దార్ నరేందర్,ఎంపీ ఓ రాజగోపాల్ రెడ్డి, ఏ ఈ ట్రాన్స్ కో భూమయ్య , ఏ ఈ విజయా సారథి, ఐ కే పి ఎ పి ఎం నర్మద,సెక్రెటరీ ప్రవలిక, వార్డ్ సభ్యులు, పంజాల బొంది గౌడ్,ఆకుల సురేష్,సత్తు పర్యారములు,నెల్లి శంకరమ్మ,పోగుల సునీత,మాచెర్ల హర్షిత,నాయకులు నేరుమాట్ల మల్లేశం,చోక్కల్లా కనకయ్య,సత్తు శ్రీనివాస్, చొక్కల్ల తిరుపతి ,తోట రాజన్న,అవుల వెంకటి,అధికారులు సి ఏ లు గంగ,సునీత,అంగన్వాడీ టీచర్స్ మల్లీశ్వరి, లావణ్య ఇతర గ్రామాల సెక్రెటరీ లు ప్రజలు పాల్గొన్నారు.

## అయోధ్య రామ మందిరం అక్షింతల శోభయాత్ర

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



అయోధ్య రామ మందిరం నుండి అక్షింతలు నుస్తులాపూరు దేవాలయం నుండి మన్నంపల్లి గ్రామానికి తీసుకురావడం జరిగింది. గ్రామంలోని గ్రామ ప్రజలు గ్రామ నాయకులు హనుమాన్ భక్తులు అయ్యప్ప భక్తులు కళాకారులు నాటక రంగం సభ్యులంతా రావడం జరిగింది మహిళా మణులతో మంగళహారలతో గ్రామంలో శోభయాత్ర చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గొల్ల గణేష్, రావుల శ్రీనివాస్ గౌడ్, పొన్నం అనిల్ గౌడ్ కొయ్యల తిరుపతి గౌడ్ రావుల మల్లేశం గౌడ్ నాంపల్లి శంకర్ కందుకూరి నరేందర్ మహేందర్ ఈశ్వర చారి., పైడిపల్లి సంజీవ్ కొలిపక కిరణ్, అనగోని శ్రీనివాస్, కందుకూరి ఆనందచారి, గడ్డం సుగుణ శ్రీనివాస్ రెడ్డి, మారకుండా వెంకన్న, రమణ, మారకుండా లత గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శోభాయాత్రను విజయవంతం చేయడం జరిగింది.

## పోలంపల్లి లో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

**తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ అక్బర్ అన్నారు.శనివారం తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామంలో సర్పంచ్ బొజ్జ తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవానికి హాజరై భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి సభకులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ కులమతాలకు అతీతంగా ఉంటు రాజ్యాంగం ద్వారా సక్రమించిన హక్కులను ప్రతి ఒక్కరూ పొందాలని సూచించారు.ఏదైనా సమస్యలు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. అనంతరం సర్పంచ్ బొజ్జ తిరుపతి మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటివరకు ప్రజలంతా కలిసిమెలిసి ఉంటున్నారని ఇదేవిధంగా సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలని సూచించారు.అనంతరం అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు పారునంది జలపతి మాట్లాడుతూ సమాజంలో కులాల పట్ల,వ్యక్తుల పట్ల ఆర్థిక అసమానతలు తొలగించడానికి,సమాజంలో అంటరానితనం అనేది లేకుండా నిర్మూలించడమే పౌర హక్కుల దినోత్సవ ముఖ్య ఉద్దేశం అని అన్నారు.ఈ చట్టాల పట్ల ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండలని అన్నారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు అంబేద్కర్ సంఘ నాయకులు ముకుమ్మడిగా గ్రామంలో గత 50 సంవత్సరాల నుంచి సర్పంచుకు ఎస్సీ రిజర్వేషన్ అనేదే లేదని సభ దృష్టికి తీసుకువస్తూ,గ్రామంలో అధికంగా ఎస్సీ జనాభా ఉన్న కూడా రిజర్వేషన్ రావడం లేదని అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగింది,దీంతోపాటు దళితులకు ఇదివరకు ఉన్న భూములకు పట్టా సర్టిఫికెట్లు మంజూరు చేసి పాస్ బుక్ ఇవ్వాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బండారి రమేష్,పలు శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శి ,అంబెడ్కర్ సంఘం అధ్యక్షులు దొబ్బల రాజవీరు,ఉపాధ్యక్షులు కనకం శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి ఖమ్మం కుమారస్వామి,గౌరవ అధక్షులు ఖమ్మం కృష్ణ, సభ్యులు పౌల్, తిరుపతి,దుర్గాప్రసాద్, మొగిలి,రాజయ్య, శివ, భూమయ్య, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు...

## సెయింట్ జార్జ్ లో ముందస్తు న్యూ ఇయర్ వేడుకలు.

**సూర్య,కరీంనగర్ రూరల్**



కరీంనగర్లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల (సీబీఎస్ఈ)లో శనివారం మందస్తు న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు బహు చక్కనైనటువంటి నృత్య, నాటక ప్రదర్శనలు మరియు స్పీచ్ లతో అదరగొట్టారు.ఈ కార్యక్రమంలో భాగంగా చైర్మన్ డా.పి. ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ మనం కొత్త సంవత్సరాన్ని ఆట పాటలతో సెలబ్రేట్ చేసుకుని, చేదు జ్ఞాపకాలను వదులుతూ, జరిగిన విషయాలనుండి మంచి నేర్చుకుంటూ ముమ్ముందు బహు చక్కగా నడుచుకోవాలని తెలిపారు. తదుపరి క్లాస్ టీచర్స్ చే విద్యార్థులు కేక్ చేసి అందరూ ఆనందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా అయోధ్య శ్రీరాముని తలంబ్రాల సేకరణ

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలో శని వారం అయోధ్య శ్రీరాముని కోసం తలంబ్రాల సేకరణ కార్యక్ర^మాన్ని అంగరంగ వైభవంగా హిం దూ భక్తులు, బిజెపి నాయకుల ఆధ్వర్య ంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వీణవంక వేద బ్రాహ్మణుడు బ్రహ్మశ్రీ గూడ జగదీశ్వర శర్మ మాట్లాడుతూ అఖండ భారత అవని ఎన్నో ఏళ్లుగా హిందువులంతా మహా యజ్ఞంగా భావించే అయోధ్యలో శ్రీరామ మందిరం నిర్మాణం చేపట్టిన నాటి నుండి కండ్లు కాసేలాగా ఎదురుచూస్తున్న భారతదేశ హిందూ పౌరులకు అఖండ జగతిలో జనవరి 22న శ్రీరాముడు ప్రాణ ప్రతిష్ట కాబోతున్నాడని సంతోషిస్తూ, అయోధ్య శ్రీరాముని కొరకు అక్షింతలు వితరణలు గ్రామ గ్రామాన ప్రజలు సంతోషంగా తయారు చేస్తూ వీణవంక గ్రామ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి సన్నిధానంలో అయోధ్య రామునికి తలంబ్రాలు పంపడం జరిగిందని, అయోధ్య శ్రీ రాముని అండదండలతో భారతదేశం సుభిక్షంగా, ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు వర్థిల్లుతారని కొనియాడారు. గ్రామ వాసులందరం శ్రీరాముని ప్రాణ ప్రతిష్టకు ముందు జనవరి 20 నుండి జనవరి 24వ తేదీ వరకు ప్రతి ఒక్కరి గృహంలో ఐదు రోజులు 5 దీపాలు వెలిగించాలని, నిత్యం శ్రీరామున్ని స్మరించుకోవాలని తెలిపారు. జైశ్రీరామ్ అంటూ... భక్తులతో బస్టాండ్ నుండి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు దేవత మూర్తి పాటలతో భక్తులంతా, గ్రామ పురవీధుల గుండా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి సన్నిధానానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో వీణవంక వేద పండితుడు బ్రహ్మశ్రీ గూడ జగదీశ్వర శర్మ, వైస్ ఎంపీపీ రాయి శెట్టి లత శ్రీనివాస్, వార్డు సభ్యులు వెంకటరమణ, భక్తులు బాపన్న, శ్రీనివాస్, రమేష్, పున్నం శేఖర్, అధ్యక్షులు ఆదిరెడ్డి, నాయకులు పుప్పాల రఘు, సాగర్ రెడ్డి, సంపత్ నరసింహారాజు, మాజీ ఎంపిటిసి మోటం వెంకటేష్, దామోదర్, రాజు, సదానందం, నరేష్, శ్రీనివాస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో అధ్యాపకులకు శిక్షణా శిబిరం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



స్థానిక మంకమ్మతోట లోని శ్రీ చైతన్య డిగ్రీ, పి. జి. కళాశాలలో శుక్రవారం రోజు అధ్యాపకులకు శిక్షణ శిబిరం నిర్వహించడం జరిగిందని చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొన్న శాతవాహన విశ్వ విద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి డా ఎన్ వి శ్రీరంగ ప్రసాద్ Engage to Empower - Strategies for Dynamic ClassRooms అనే అంశం పై ప్రసంగించారు.ఆయన అధ్యాపకులకు సమర్థ వంతమైన భోదన పద్ధతులు,తరగతి గది నిర్వహణ, విద్యార్థుల్లో హాజరు, జిజ్ఞాసను ఎలా పెంపొందించాలనే అంశాలపై అవగాహన కల్పించారు.అనంతరం ముఖ్య అతిధి రంగప్రసాద్ ని సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా ఎల్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ ఎస్ కృష్ణారెడ్డి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ప్రజా పాలన కార్యక్రమాన్ని సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్

**సూర్య, వీణవంక**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల పథకంలో భాగంగా ప్రజా పాలన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా వీణవంక మండ ల పరిధిలో గల బ్రాహ్మణపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ప్రఫుల్ దేశాయ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కార్యక్రమం జరుగుతున్న తీరును పరిశీలించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తు ఫాములను అందరికీ అందే విధంగా అందుబాటులో ఉంచాలని తెలిపారు. దళారులు దరఖాస్తు ఫాములను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రజలకు అనుగుణంగా దరఖాస్తు ఫాములోని అంశాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వీణవంక తిరుమల రావు, స్పెషల్ ఆఫీసర్ టి. మహేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు యాసంగి పంటకు అందుబాటులో యూరియా

### - సింగిల్ విండో అధ్యక్షులు విజయ భాస్కర్ రెడ్డి

**సూర్య, వీణవంక**

రైతులకు అందుబాటులో ఉండే విధంగా వీణవంక సహకార సంఘం ఆధ్వర్యంలో నర్సింగాపూర్ గోదాం లో యూరియా ను అందుబాటులో ఉంచడం జరిగిందని సింగిల్ విండో అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంఘం ఎప్పుడు రైతుల పట్ల అండగా ఉంటుందని, సంఘ అభివృద్ధి కొరకు రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తుగానే యూరియాను తేవడం జరిగిందని, దీనిని ప్రతి ఒక్క రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



# ప్రతి పేద వారికి పథకాలు అందించడమే ప్రభుత్వ ఉద్దేశం

**సూర్య జగిత్యాల**

ప్రతీ పేద వారికి పథకాలు అందించడమే ప్రభుత్వ ఉద్దేశ్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున పెగడపల్లి మండలం కేంద్రం, నందగిరి గ్రామాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన ఆర్ గ్యారంటీ వాగ్దానాలను నెరవేర్చడం ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ముఖ్యమంత్రి గా ప్రమాణం చేసిన 48 గంటల్లోనే మహాలక్ష్మి, చేయూత కార్యక్రమాలను అమలు పరచి తెలంగాణ ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ క్రింద వైద్య పరిమితిని 10 లక్షలకు పెంచడం జరిగిందని తెలిపారు. మిగిలిన ఐదు గ్యారంటీ పథకాలను అమలు చేసేందుకు ఈ నెల 28 నుండి జనవరి 6, 2024 వరకు ప్రజా పాలన కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం జరుతున్నదని, ప్రతీ ఒక పేద కుటుంబానికి ఈ పథకాలు వర్తించే విధంగా అధికారులు ప్రజలకు సహకరిస్తున్నారని తెలిపారు. ప్రజలు మార్పు కోసం తమ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని, వారి నమ్మకాన్ని నిజం చేయడమే ముఖ్యమంత్రి ఉద్దేశ్య మని అన్నారు. ప్రజలకు ఇచ్చిన



వాగ్దానాన్ని 100 శాతం అమలు పరచడం జరుగుతుందని తెలిపారు. పార్టీలకు అతీతంగా నాయకులు ప్రజల మెలుకు సహకరించాలని, అధికారులు ప్రజలకు సేవలు అందించాలని అన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికార యంత్రాంగం పనిచేస్తున్నారని తెలిపారు. ప్రజల ముంగిట్లో ప్రభుత్వం చేరి వారి సమస్యలు తెలుసుకోవడానికే ప్రజా పాలన ఏర్పాటుచేయడం జరిగిందని తెలిపారు. ధర్మపురి నియోజక వర్గంలో 129 గ్రామాల్లోని 2.25 లక్షల ప్రజలకు సేవకుడిగా పనిచేస్తానని, ఏ సమయంలో నైన తనను సమస్యలపై కలువ వచ్చని అన్నారు. సంక్షేమ ఫలాలు ప్రతీ పేద కుటుంబానికి అందించచమే తమ కర్తవ్యమని అన్నారు. ప్రజల కష్టఖాలను తెలిసిన వాడినని, వారి అభివృద్ధికి సహకరిస్తానని పేర్కొన్నారు. జడ్పీటిసి రాజేందర్ రావు మాట్లాడుతూ, పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, మధ్యవర్తుల మాటలను నమ్మవద్దని అన్నారు. ఎంపిపి శోభ మాట్లాడుతూ, పేదల కోసం కలసికట్టుగా పనిచేసి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు అందించాలని అన్నారు. నియోజక వర్గ ప్రత్యేక అధికారి కె.లక్ష్మి నారాయణ మాట్లాడుతూ, ప్రజల సమక్షంలోనే ప్రభుత్వ వచ్చి ఆరు గ్యారంటీ లను పేద ప్రజలు అందించ దానికి యంత్రాంగం రావడం జరింగిందని తెలుపుతూ, దరఖాస్తు చేసుకునే విధానాన్ని వివరించారు. అనంతరం పలువురు దరఖాస్తు దారుల నుండి అర్జీలను స్వీకరించారు. సర్పంచులు శ్రీనివాస్, రాకేష్ , ఉపసర్పంచ్ లు, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.




## ఆరు గ్యారెంటీ ల దరఖాస్తులు పూర్తిగా ఉచితం

**- అడిషనల్ కలెక్టర్ టిఎస్ దివాకర**

**సూర్య జగిత్యాల ప్రతినిధి:12**



ఆరు గ్యారంటీ పథకాలకు అర్హులైన లబ్ధిదారులు ప్రజా పాలన కార్యక్ర మాలలో దరఖాస్తు చేసుకునేందు కు అవసరమైన ఫారాలను ఉచి తంగా ప్రభుత్వం అందజే స్తుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.ఎస్.దివాకర ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక గ్రామ పంచాయతీ, మునిసిపల్, మండల అభివృద్ధి అధికారి, తహాశీల్దార్ కార్యాలయాల్లో ఉచితంగా పొందవచ్చని ఆయన తెలిపారు. రేషన్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకునే వారు ప్రజా పాలన జరిగే సమావేశాలలో తెల్ల కాగితం పై దరఖాస్తు రాసి ప్రత్యేక కౌంటర్ లో అందజేయాలని లేదా మీ సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీ రమణను కలిసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**



ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణను జగిత్యాల పట్టణంలోని వారి నివాసం లో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ శనివారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. వారి వెంట జగిత్యాల పట్టణ బి అర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ధరఖాస్తులు ఉచితంగా అందజేస్తాం

**- అదనపు కలెక్టర్ దివాకర**

**సూర్య జగిత్యాల**

ఆరు గ్యారంటీ పథకాలకు అర్హులైన లబ్ధిదారులు ప్రజా పాలన కార్యక్రమాలలో దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన ఫారాలను ఉచితంగా ప్రభుత్వం అందజేస్తుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.ఎస్.దివాకర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక గ్రామ పంచాయతీ, మునిసిపల్, మండల అభివృద్ధి అధికారి, తహాశీల్దార్ కార్యాలయాల్లో ఉచితంగా పొందవచ్చని ఆయన తెలిపారు. రేషన్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకునే వారు ప్రజా పాలన జరిగే సమావేశాలలో తెల్ల కాగితం పై దరఖాస్తు రాసి ప్రత్యేక కౌంటర్ లో అందజేయాలని లేదా మీ సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వయోవృద్దులకు అస్సోసియేషన్ ఆసరా

**-తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అస్సోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల**



వయోవృద్దుల సంక్షేమం,రక్షణ చట్టం అమలులో ఆసరా కోసం తెలంగాణ ప్రభుత్వ గుర్తింపు పొందిన ఏకైక అస్సోసియేషన్ తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అస్సోసియేషన్ అని ఆ అస్సోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు.శనివారం జగిత్యాల ఆర్డీవో కార్యాలయ ఆవరణలోని అస్సోసియేషన్ కార్యాలయ కౌన్సిలింగ్ కేంద్రంలో జిల్లాలో వయోవృద్దులైన తల్లిదండ్రులను నిరాదరణకు గురిచేస్తున్న జగిత్యాల, కోరుట్ల,మెట్ పల్లి,డివిజన్ల కు సంబంధించిన కొందరు కొడుకులను రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, కాన్సిలియేషన్ అధికారులు పి.హన్మంత్ రెడ్డి, పి.శివానందం, జి.రాజ్ మోహన్, ఎన్.లక్ష్మీ నారాయణ లు ఆ తల్లిదండ్రులు అస్సోసియేషన్ కు చేసిన ఫిర్యాదు మేరకు కౌన్సెలింగ్ చేశారు. అనంతరం అస్సోసియేషన్ ఆవిర్భావ దినోత్సవం సన్నాహక సమావేశం నిర్వహించారు.2016 లో ప్రభుత్వం గుర్తింపు పొంది 33 జిల్లాల్లో కలెక్టర్ కార్యాలయాల్లో,రెవెన్యూ డివిజన్ కార్యాలయాల్లో తమ అస్సోసియేషన్ చేస్తున్న వయోధికుల కార్యక్రమాలు, కౌన్సెలింగ్ ల కోసం గదులు, కొన్ని జిల్లాల్లో ప్రభుత్వం స్థలాలు కేటాయించగా అస్సోసియేషన్ భవనాలు తమ రాష్ట్ర అధ్యక్షుడు రిటైర్డ్ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారి పి.నర్సింహా రావు ఆధ్వర్యంలో ఏర్పాటయ్యా యన్నారు. గత వారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని,సంక్షేమ సీతక్క లను తమ అస్సోసియేషన్ తరపున సన్మానించి రాష్ట్ర,జిల్లాల ప్రతినిధుల తో కలిసి తమ సమస్యలు వివరించగా సానుకూలంగా స్పందించారని, తమ అస్సోసియేషన్ ఆవిర్భావ సభ హైదరాబాద్ రవీంద్రభారతిలో జనవరి రెండో వారంలో జరుగనున్నదని,ఆ సమావేశానికి ముఖ్యమంత్రి,సంక్షేమ మంత్రు లను తమ రాష్ట్ర అధ్యక్షుడు ఆహ్వానించినట్లు చెప్పారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టీ విశ్వనాథం, ఉపాధ్యక్షుడు బొల్లం విజయ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు,కోశాధికారి వెలు ముల ప్రకాష్ రావు,సంయుక్త కార్యదర్శి బోబ్బాటి కరుణ,కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివా నందం, మెట్ పల్లి అధ్యక్షుడు ఒజ్జల బుచ్చి రెడ్డి, కార్యదర్శి సీనియర్ జర్నలిస్టు సౌడాల కమలాకర్, జిల్లా, డివిజన్, మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజలకు అండగా ఉందాం..

**- కార్యకర్తలకు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పిలుపు**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడుతూ ప్రభుత్వం ద్వారా ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా చూసే బాధ్యత బిఆర్ఎస్ కార్యకర్తల పైన ఉందని, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని, ప్రజలకు అండగా ఉండాలని, అందరూ ధైర్యంగా ఉండి ప్రజా సమస్యలపై పోరాడాలని నాయకులకు కార్యకర్తలకు ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. జగిత్యాల ఎమ్మెల్యే గా గెలిచి మొదటి సారి మండల కేంద్రానికి వచ్చిన సందర్భంగా మండల ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికి, సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సారంగాపూర్ మండల కేంద్రం లో కళ్యాణ మండపంలో మండల అన్ని గ్రామాల ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాకున్న అధైర్య పడవద్దని జగిత్యాల నియోజకవర్గం లో కార్యకర్తలకు అనునిత్యం అండగా ఉంటామని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు గుర్రాల రాజేందర్ రెడ్డి, జెడ్పీటీసీ మనోహర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సురేందర్, పాక్స్ ఛైర్మెన్ మల్లారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్, ఎంపీటీసీ ఫోరం సుధాకర్ రావు, మాజి సర్పంచ్ సీనియర్ నాయకులు మల్లేశం, యూత్ అధ్యక్షులు మదన్, సర్పంచులు, ఎంపీటీసీ లు, ఉప సర్పంచిలు, బి అర్ ఎస్ పార్టీ వివిధ విభాగాల నాయకులు, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామల్లోకి అయోధ్య రామయ్య అక్షింతలు

**సూర్య వెల్గటూర్**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయోధ్య రామయ్య అక్షింతలను శనివారం రాజక్కపల్లి, కుమ్మరిపల్లి గ్రామాల్లోకి వచ్చాయి వాటిని గ్రామస్తులు బ్యాండ్,డప్పు చప్పుళ్లతో రామయ్య తలంబ్రాలు తలపై పెట్టుకుని ఆంజనేయ స్వామి ఆలయం వరకు ఊరేగింపుగా వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచ్ లు బోడకుంటి రమేష్,కొప్పుల విద్యాసాగర్ లతో పాటు మార్కెట్ కమిటీ ఛైర్మన్ పత్తి పాక వెంకటేష్, ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ... పవిత్ర అయోధ్య రామాలయం నుంచి అక్షింతలు తమ గ్రామానికి రావడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు,మహిళలు పాల్గొన్నారు.

# ప్రజలకు అన్ని ఇబ్బందులే

**- ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి - ప్రజాపాలన సెంటర్లను పర్యవేక్షించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**

**సూర్య- కోరుట్ల**

ప్రజా పాలన సభలలో ప్రజలందరికీ ఇబ్బందులే కలుగుతున్నాయని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. కోరుట్ల పట్టణంలోని పలు వార్డుల్లో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా కొత్త లబ్ధిదారుల పెన్షన్స్, ఇల్లు, గ్యాస్ సబ్సిడీ, ఉచిత కరెంటు కోసం అప్లై చేసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన ప్రజా పాలన సెంటర్లను శనివారం పర్యవేక్షించి అధికారులతో జరుగుతున్న పనితీరును కార్యక్రమాల పై పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా అన్ని రకాలుగా అధికారులు, సిబ్బంది సహకరించాలని బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులు అందుబాటులో ఉండి ప్రజలకు అప్లికేషన్లు నమోదు చేయిస్తూ సహాయ సహకారాలను అందించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కోరారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వార్డు సభలలో జిరాక్స్ కోసం, ఫోటోల కోసం ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని, జేబు నుండి మూడు, నాలుగు వందలు ఖర్చు చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ప్రభుత్వమే వార్డు సభల వద్ద జిరాక్స్ మిషన్ ,తాత్కాలిక ఫోటోగ్రఫీ ఏర్పాటు చేస్తే ప్రజలకు ఇబ్బందులు కలిగి ఉండేవి కాదని తెలిపారు. కొందరు భార్య, భర్త వేరువేరుగా దరఖాస్తులు చేసుకుంటున్నారని అన్నారు. అధికారులకు సరైన సమాచారం లేకపోవడంతోనే ఇలా జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం సరైన గైడ్లైన్స్ అధికారులకు తెలపాలని కోరారు. కొందరికి రేషన్ కార్డు లేకపోవడంతో అయోమయానికి గురవుతున్నారని కొత్త రేషన్ కార్డులను కూడా అందించాలని కోరారు .గతంలోని కెసిఆర్ ప్రభుత్వం ఇంటి వద్దకే వెళ్లి సమగ్ర కుటుంబ సర్వేను చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూశామని గుర్తు చేశారు. ఏది ఏమైనా ఇచ్చిన హామీలను ప్రజలకు తప్పకుండా అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వారితో మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీద పవన్, కోరుట్ల పట్టణ, మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు అన్నం అనిల్, దారిశెట్టి రాజేష్ , కౌన్సిలర్లు బలిజ పద్మ రాజారెడ్డి, ఆడెపు కమల మధు, పోగుల ఉమారాణి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యూత్ నాయకులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాల్వ శ్రీరాంపూర్ కు చేరుకున్న అయోధ్య అక్షింతలు.

## - ఘన స్వాగతం పలికిన వి హెచ్ పి నాయకులు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

శ్రీరామ జన్మభూమి అయోధ్య నుండి అక్షింతలు శనివారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చేరుకున్నాయి. ఈ అక్షింతలకు మండల కేంద్రంలో అపూర్వ స్వాగతం లభించింది. మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయం నుండి రామాలయం వరకు భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో అక్షితల కలశాలను తలపైన పెట్టుకుని శ్రీరామ నామ సంకీర్తనలతో ఊరేగించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని భజనలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ నాయకులు మాట్లాడుతూ ప్రపంచంలోని కోట్లాది హిందువుల కలలను సాకారం చేస్తూ శ్రీ రామ జన్మభూమి అయోధ్యలో భవ్యమైన ఆలయ నిర్మాణం పూర్తయి జనవరి 22న మందిరం ప్రారంభం అవుతున్న సందర్భంగా 22వ తారీఖు నాడు ప్రాణ ప్రతిష్ట సమయంలో ప్రతి ఇంటిలో అందరూ పూజ చేసుకోవాలని, ప్రతి దేవాలయంలో ఘంటానాదం చేయాలని, సాయంత్రం ప్రతి ఇంట్లో దీపాలు వెలిగించాలని తెలిపారు. అక్షింతలు జనవరి ఒకటవ తారీఖు నుండి 15వ తారీకు వరకు ప్రతి ఒక్కరికి గడపగడపకు అందిస్తామని వాటిని ఎలా ఉపయోగించుకోవాలని ప్రతి ఇంటికి గడపగడపకు తిరిగి చెబుతామని తెలిపారు. ఈ సందర్భంగా అయోధ్య నుండి వచ్చిన అక్షింతలతో



పాటు ఆహ్వాన పత్రాలు, శ్రీరాముల చిత్రపటాన్ని ప్రతి ఇంటింటికి అందించేందుకు శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో విశ్వహిందూ పరిషత్ వారు ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. అక్షింతలు హిందువులకు పరమ పవిత్రమైనవి. పూజలో ఉపయోగించిన అక్షింతలను భక్తులంతా నెత్తిన చల్లుకుని ఎంతో పవిత్రత, భద్రత, దైవానుగ్రహం పొందినట్లు భావిస్తారనీ అన్నారు. అవే అక్షింతలు అయోధ్య నుంచి వస్తే వాటికి ఉండే ప్రాధాన్యం చెప్పేదేముంది అన్నారు. ఐదు శతాబ్దాలుగా యావత్ హిందూ సమాజం తమ ఆరాధ్య దైవం, మర్యాదా పురుషోత్తముడు శ్రీరామునికి ఆయన జన్మభూమిలో భవ్య మందిర పునర్నిర్మాణం కోసం ఉద్యమించింది. హిందువులు ఎన్నో కష్టనష్టాల కోర్చారు. ప్రాణాలర్పించారు. భారత అత్యున్నత న్యాయస్థానం తీర్పుతో ఎట్టకేలకు మందిర నిర్మాణానికి మార్గం సుగమమైందనీ ఆ భవ్య రామమందిరంలో వచ్చే జనవరి 22న రామ్‌లల్లా (బాలరాముడు) విగ్రహ ప్రతిష్ఠాపన మహా ఉత్సవం భవ్యంగా జరగనుందనీ వివరించారు ఆ సందర్భంగా ఆ ఉత్సవానికి స్వాగతం పలుకుతూ అయోధ్యలో ఉపయోగించిన అక్షింతలను దేశవ్యాప్తంగా హిందువులందరికీ అందించాలని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు నిర్ణయించిందన్నారు. జనవరి 1 నుంచి 15 వరకు ఈ అక్షింతలతో పాటు భవ్యమందిర చిత్రపటం, కరపత్రం ఇంటింటికీ అందించే ఏర్పాట్లు చేస్తున్నామని, అయోధ్య ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం, అనంతరం మందిర దర్శనానికి ఆహ్వానించడానికి దేశవ్యాప్తంగా ప్రతి హృదయాన్ని తట్టి లేపాలని, ప్రతి గ్రామాన్ని రామమయం చేయాలనేదే ఈ కార్యక్రమ ముఖ్యోద్దేశం అని తీర్థక్షేత్ర ట్రస్టు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహ సంయోజక్ ప్రయాక రావు నాగరాజు, జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ జూకంటి శిరీష, ఎంపీటీసీ గూడెపు జనార్దన్ రెడ్డి, మండల సంయోజక్ దాముక అచ్యుత్ కుమార్, సహ సంయోజక్ వెంకటేశ్వర్లు రాఘవులు ,కుమార్, గులాబం రాజేష్, సురేష్ , సంపత్ ,రాములు, సదయ్య, విశ్వహిందూ పరిషత్ సభ్యులు, మహిళలు, పాల్గొన్నారు.






## ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించిన పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ కరుణశ్రీ

**సూర్య మంథని**

ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ కరుణశ్రీ హాజరై పలు దరఖాస్తులను పరిశీలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పథకంలో భాగంగా మంథని మున్సిపల్ ఆఫీసులో దరఖాస్తుదారులకు పలు విషయాలపై అవగాహన కల్పించి లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను పరిశీలించి స్వీకరింపజేశారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ కమిషనర్ శ్రీ గుట్టల మల్లికార్జున స్వామి, విద్యుత్ శాఖ %రాజు% శ్రీ మల్లయ్య , మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ అరేపల్లి కుమార్, లబ్ధి దారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న మంథని ఎంపీపీ

**సూర్య మంథని**



తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం లో ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు గారి ఆదేశాల మేరకు మంథని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కొండా శంకర్ శనివారం మంథని మండలం లో 3 వ రోజు ప్రజాపాలన కార్యక్రమంలో అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి కొండా శంకర్ మాట్లాడుతూ.. సోమనపల్లి, నాగెపల్లి, ఖాన్ సాయిపెట్, ఖానాపూర్, మల్లేపల్లి, విలోచవరం, బెస్తపల్లి,చిల్లపల్లి గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంలో ప్రజలనుండి మంచి స్పందన లభిస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పథకాలతో ప్రజల కల నెరవేరుతుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలకు ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య భీమా 10 లక్షల పథకం అమలు చేస్తోందని అన్నారు. అలాగే మిగిలిన నాలుగు గ్యారెంటీ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖచ్చితంగా అమలు చేస్తారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు ఎంపీటీసీలు మరియు ప్రజాప్రతినిధులు, మంథని తహశీల్దార్ రాజయ్య, ఎంపీడీవో రమేష్, ఎంపీఓ ఆరిఫ్, ఏపీవో సదానందం, ఏవో శ్రీకాంత్,విద్యుత్, పోలీస్ వివిధ శాఖల అధికారులు ఆశా వర్కర్లు, కాంగ్రెస్ నాయకులు, అధిక సంఖ్యలో ప్రజలు,మహిళలు పాల్గొన్నారు.



## ప్రజాపాలన కు విశేష స్పందన

### - మంథని ఆర్డీవో హనుమాన్ నాయక్

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో శనివారం ప్రజాపాలన కు విశేష స్పందన లభించిందనీ మంథని ఆర్డీవో హనుమ నాయక్ తెలిపారు. గ్రామ పంచాయతీలోని పరిధిలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంను ఆయన పరిశీలించారు. సుమారు గా 900 అభయ హస్తం దరఖాస్తులు, రేషన్ కార్డు కొరకు సుమారుగా 200 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్, భగీరథ ఈ.ఈ పూర్ణ చందర్, డీ.ఎల్.పీ.ఓ తేజవత్ రాంబాబు, ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య, జెడ్పీటీసీ మ్యాదరబోయిన శారద కుమార్,సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, ఎంపీటీసీ ధర్మల రాజ సంపత్, ఉప సర్పంచ్ దుబ్బాక సత్య రెడ్డి, ఎంపీడీవో ఇనుముల రమేష్, డిప్యూటీ తహశీల్దార్ అన్నపురెడ్డి రాకేష్, ఏఈ (ఎన్.పి.డి.సి.ఎల్) కాల్వ మహేందర్ రెడ్డి, ఏఈ (పీఆర్) రవికుమార్, ఏ.పీ.ఎం గొట్టె స్వరూప రాణి, ఐసీడీఎస్ సూపర్వైజర్ రజిత, ఏఈఓ గుడికందుల.అరవింద్, సెక్రెటరీ లు పెండ్లి రమ్య, పురెల్లి ఆకాష్, జంజర్ల అమల, ఇరుగురాల.శ్రీనివాస్, అల్లి రామ్మోహన్, గుండ్రాతి శ్యామ్, పంబాటి పోషం, ఉపాధి ఈసీ రాసకొండ లక్ష్మణ్, టి.ఏ లింగాల సుప్రియ, ఎలబోయిన. మహేష్, ఫీల్డ్ అసిస్టెంట్ సందవేన జ్యోతి,ముప్పిడి నగేష్, సతీష్ కారోబార్ కొండపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారి అవార్డు అందుకున్న లక్ష్మీనారాయణ కి సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ లో ఉత్తమ అధికారి అవార్డు తీసుకున్న సీనియర్ సెక్యూరిటీ అధికారి ఇనుగాల లక్ష్మీనారా యణ ని టిబిజికెఎస్ యూని యన్ సెక్యూరిటీ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా శాలువా కప్పి సన్మానం చేయడం జరిగింది. ఇటువంటి అవార్డులు మరెన్నో అందుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ ఆర్జీ-3 వైస్ ప్రెసిడెంట్ గౌతం శంకరయ్య, దేవ శ్రీనివాస్, పొన్నం సదయ్య, బి.శివశంకర్, పి.రామయ్య, చిప్ప సురేష్,కె. రామస్వామి, ఎ.సదానందం,ముజాఫర్ ఖాన్ పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రచారం

**సూర్య-పెద్దపల్లి రూరల్**

పెద్దపెల్లి మండలంలోని కొత్తపెల్లి గ్రామంలో జరిగిన భారత్ వికసిత యాత్రలో భాగంగా గ్రామాల్లో మోదీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా దళారి వ్యవస్థను రూపుమాపే ప్రయత్నంలో భాగంగా సంక్షేమ ఫలాలు నేరుగా లబ్దిదారుడికే చేరాలని మహిళల జన్ ధన్ జీరో ఖాతాలు, ఉజ్వల యోజన కింద అర్హులైన నిరుపేదలకు ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు , రైతులకు ఎరువులు సబ్సిడీపై అందిచడంతో పాటు అయిదేళ్ళుగా ఉచిత రేషన్ , ప్రచార రథం ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వీడియో రూపంలో చూపించి అవగాహన కల్పించారు. అనంతరం నరేంద్ర మోడీ లోగో తో రూపొంది ంచిన నూతన సంవత్సర క్యాలెండరు ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి సంతోష్, జిల్లా దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, ఏఎన్ ఎం ధనలక్ష్మి, పోస్ట్ మాస్టర్ కోటి, వార్డు సభ్యులు రాజు, ప్రవీణ్, అజయ్, నరేష్, కుమార స్వామి, పెర్క కనుకయ్య, ఉన్నారు.



## ప్లాస్టిక్ నివారణ అందరి బాధ్యత

**సూర్య మంథని**



ప్లాస్టిక్ ను నివారించి, పర్యావరణాన్ని కాపాడాలని అమ్మ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు అంకరి కుమార్ అన్నారు. శనివారం మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో పర్యావరణ నివారణ పై అమ్మ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల అనేక దుష్ప్రభావాలు ఏర్పడే ప్రమాదం ఉందని, క్యాన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని ప్లాస్టిక్ ను పూర్తిగా నివారించి పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సయ్యద్ సలీమ్ ఉపాధ్యాయులు రావుల తిరుమల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి

### - ప్రజా ప్రతినిధులు, అధికారులు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాల్వ శ్రీరాంపూర్ ఎంపీపీ నూనేటీ సంపత్, జెడ్పిటిసి వంగల తిరుపతి రెడ్డి, మండల ప్రత్యేక అధికారి ఆదిరెడ్డి, తహసిల్దార్ జహెద్ పాష, ఎంపీడీవో రామ్మోహన చారి, ఏవో నాగార్జున లు అన్నారు. శనివారం మండలంలోని మల్యాల, మంగపేట్, మీర్జంపేట్, మడిపల్లి కాలనీ, మోట్లపల్లి, పందిళ్ళ గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి పలు దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేయనున్న ఆరు గ్యారెంటీ పథకాలైన మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, చేయూత, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించాలని అధికారులకు సూచించారు. ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, సర్పంచ్ లు లంక రాజేశ్వరి, బుర్ర మంగ సదానందం, పుప్పాల నాగార్జున రావు, గోనె శ్యామ్, తీగల స్వప్న నాగరాజు, దాసరి లావణ్య రమేష్, ఎంపీటీసీ రావి సదానందం, మాజీ సర్పంచ్ అటికం శంకర్ గౌడ్, ఉప సర్పంచ్ లు వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.



# ఆనందోత్సాహాల మధ్య నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి

## -డిసెంబర్ 31 సాయంత్రం నుండి జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు. -జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

సూర్య రాజన్న సిరిసిల్ల.



ఆనందోత్సాహాల మధ్య నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ జిల్లా ప్రజలకు సూచించారు.నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ జిల్లా పరిధిలోని ప్రజలు ప్రశాంతవంతమైన వాతవరణంలో ఎలాంటి ఆవాంనీయ సంఘటనలు జరగకుండా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోనేందుకు పలుసూచనలు చేస్తూ ఎస్పీ శనివారం ఒక ప్రకటన విడుదల చేసారు. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లా పరిధిలోని పట్టణాల్లో, మండల కేంద్రాల్లో,గ్రామాల్లో పెట్రోలింగ్ ,డ్రంక్ డ్రైవ్ లు ముమ్మరంగా నిర్వహిచండం జరుగుతుందని, ప్రజలు వేడుకలను ప్రజలు అర్ధరాత్రి 12.30 గంటల లోపు ముగించుకోవాలని కోరారు. డిసెంబర్ 31న రాత్రి తీసుకోవలసిన జాగ్రత్తలకు సంబంధించి భద్రత, ప్రమాద నష్టనివారణ దృష్ట్యా ఎస్పీ పలు సూచనలు చేశారు. మైనర్, యువకులకు బైకులు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది కాబట్టి తల్లిదండ్రులు మైనర్ యువకులకు బైకులు ఇవ్వరాదని, ఒకవేళ మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వ్యక్తులపై నిఘా ఉంచేందుకు జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు ముమ్మరంగా చేపట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్పీ వెల్లడించారు. అధిక శబ్దాలను చేస్తూ అజాగ్రత్తగా వాహనాలు నడుపరాదన్న ఆయన అది చాలా ప్రమాదకరమన్నారు.గుంపులు గుంపులుగా రోడ్లపై కేకలు వేస్తూ తిరగడం, వాహనాలతో ర్యాలిగా వెళ్లడం నిషిద్ధమని ఎస్పీ వెల్లడించారు.రోడ్లపై టపాసులు, మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదని, 31న రాత్రి డీజే లు నిషేధించడం జరిగిందని పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా డీజే లు వాడినట్లు అయితే వాటిని సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశంలో మద్యపానం నిషేధించ బడినందున బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పోలీస్ శాఖ తీసుకునే ముందస్తు రక్షణ చర్యలకు ప్రజలు సంపూర్ణమైన సహాయ సహకారాలు అందించాలని, నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యులతో ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని జిల్లా ఎస్పీ కోరారు.

## వేడుకల్లో శృతి మించి ప్రవర్తిస్తే చర్యలు తప్పవు

### -రాత్రి 9 గంటల నుండే డ్రంకన్ అండ్ డ్రైవ్ తనిఖీలు

### -'ఖని' వన్ టౌన్ సిఐ ఎస్.ప్రమోద్ రావు

సూర్య-గోదావరిఖని:



పాత సంవత్సరానికి విడ్కోలు చెబుతూ కొత్త సంవత్సరాన్ని స్వాగతిస్తూ డిసెంబర్ 31 అర్ధరాత్రి ఆనందోత్సాహాలతో వేడుకలు జరుపుకోవడం ఒక సాంప్రదాయంగా వస్తోందని, ఇట్టి వేడుకల్లో పాల్గొనేవారు శృతి మించి ప్రవర్తిస్తే చర్యలు తప్పవని గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఎస్.ప్రమోద్ రావు హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకలు ఒక తీపి జ్ఞాపకంగా ఉండేలా చూసుకోవాలని, శృతి మించి ప్రవర్తించడం ద్వారా చేదు జ్ఞాపకం గా మిగిలిపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల సమక్షంలో ఇంటివద్దనే ఆనందంగా వేడుకలు జరుపుకోవాలని, తల్లిదండ్రులు వారి పిల్లలు ఇంట్లో తమతో వేడుకలు జరుపుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కొంతమంది యువత తమ స్నేహితులతో వేడుకలు జరుపుకుంటామని ఇంట్లో చెప్పి, ప్రైవేటు గదులలో అతిగా మద్యం సేవించి అర్ధరాత్రి దాటిన తర్వాత మోటార్ సైకిల్ ల పై మితిమీరిన వేగంతో ప్రయాణించడం ద్వారా ప్రమాదాలకు గురి కావడం జరుగుతుందని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం నేరం అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని, అర్ధరాత్రి దాటిన తర్వాత మోటార్ సైకిల్ లపై అనవసరంగా తిరగకూడదని సూచించారు. నూతన సంవత్సర వేడుకలు ప్రత్యేకంగా జరుపుకోవడానికి ఎవరికి అనుమతులు ఇవ్వలేదని, శబ్ద కాలుష్యానికి కారణమయ్యే డీజే లు, ఇతరత్రా వాటిని వినియోగించే రాదని చెప్పారు. టపాసులు పేలుస్తూ ఇతరులకు అసౌకర్యం, ఇబ్బంది కలిగించరాదని, నూతన సంవత్సర వేడుకల్లో శృతి మీరి ప్రవర్తించే వారిపై కొరడా ఝుళిపించడానికి 31వ తేదీ రాత్రి 9 గంటల నుండే డ్రంకన్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టడం జరుగుతుందని సీఐ తెలిపారు. మితిమీరిన వేగంతో వాహనాలు నడుపుతూ కనిపిస్తే, అట్టి వారిపై చట్టపరిధిలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మోటార్ సైకిల్ ల సైలెన్సర్ లు తీసి పెద్దగా శబ్దం చేస్తూ మోటార్ సైకిల్ లను ప్రమాదకరంగా నడుపుతూ కేరింతలు కొట్టడం చేయకూడదని చెప్పారు. యువతులు, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా, వారికి ఇబ్బంది కలిగించినా కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని హెచ్చరించారు. మైనర్లు మోటారు సైకిల్ లు నడుపుతూ రోడ్లపై కనిపిస్తే ఆ మోటారు సైకిల్ యజమానిపై, వారి తల్లిదండ్రుల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## అయోధ్య రాముని పూజిత అక్షింతలు ఊరేగింపు

సూర్య మల్లాపూర్

అయోధ్య రామజన్మభూమి అక్షింతలు అన్ని గ్రామాల్లోకి చేరాయి. ఈ సందర్భంగా మండలంలోని రేగుంట గ్రామంలో హనుమాన్ దీక్షా పీఠం, ప్రజలు స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం శ్రీరాముని పూజిత అక్షింతలకు ప్రత్యేక పూజలు జరిపి శ్రీ సీతారాముల ఉత్సవ విగ్రహాలను గ్రామ పురవీధుల గుండా వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో శ్రీరామ నినాదాలతో గ్రామమంతా మార్మోగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.





## అల్ఫోర్స్ ఇ-టెక్నో లో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు

సూర్యకరీంనగర్ రూరల్

స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ ప్రాంగణంలో శనివారం సాంప్రదాయబద్ధంగా "అల్ఫోర్స్ ఫ్లేర్-2024" పేరుతో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి. నరేందర్ రెడ్డి హాజరై కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.అనంతరం ప్రత్యేకంగా అలకరించిన కేక్ ను కట్ చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు వినోదం చాలా అవసరమని తద్వారా విజయాలను సులువుగా నమోదు చేయవచ్చని తెలిపారు,విద్యార్థులకు వారాంతపు వినోద కార్యక్రమాలను సైతం నిర్వహిస్తూ వారిలో దాగిఉన్న ప్రతిభను వెలికి తీయడంలో సఫలీకృతులం అవుతున్నామని హర్షం వ్యక్తం చేసారు.2023లో ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు ఘన విజయాలను నమోదు చేసి ఆదర్శంగా నిలిచిందని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదన అభిప్రాయపడ్డారు.ప్రతి సంవత్సరం రెట్టింపు ఉత్సహంతో విజయాలను నమోదు చేస్తూ ఆదర్శంగా ఉంటున్నదని తెలుపుతూ విజయామే లక్ష్యంగా ముందుకు పయనించి కొనసాగాలని సూచించారు.వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి "రామయ్య వస్తావయ్యా", "లింగిడి", "శివతాండవం", "ముద్దుగారే యశోద', పలు జానపద నృత్యాలు చాలా ఆకర్షించాయి. విద్యార్థులు చేపట్టినటువంటి నవ్వుతో జీవితం.... పరిపూర్ణం కార్యక్రమం కడుపారా నవ్వింపజేసింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళ సంఘాల సభ్యులకు ఫ్యాషన్ డిజైనింగ్ లో ఉచిత శిక్షణ

సూర్య జగిత్యాల

నాబార్డు, స్పందన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జగిత్యాల రూరల్ మండలం తకళ్లపల్లి గ్రామంలో శనివారం ఉచిత ఫ్యాషన్ డిజైనింగ్ శిక్షణ తరగతులను ప్రారంభించారు. స్పందన ఆర్గనైజర్ శోభారాణి మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో గ్రామీణ మహిళల అభివృద్ధి కోసం వివిధ రకాల ఉచిత శిక్షణ లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆర్థికంగా ఎదుగుదల కు గ్రామీణాభివృద్ధి శాఖ సహకార%శీ%తో మహిళలు ఆర్థికంగా ఎదుగుదలకు ఎన్నో కార్యక్రమాలు చేస్తు ముందుకు వెళ్లడం జరుగుతు%శీ%దని అందులో భాగంగా మహిళ సంఘల సభ్యులకు ఉచిత ఫ్యాషన్ డిజైనింగ్ లో శిక్షణ ఇస్తున్నామన్నారు.శిక్షణ కాలం 15 రోజులు ఉంటుందని,శిక్షణ సమయంలో భోజన%శీ%, గౌరవ భత్యం తో పాటు శిక్షణ పూర్తి అయ్యాక నాబార్డు వారి ధ్రువీకరణ పత్రం అందజేయడం జరుగుతుందని అన్నారు. టి.లైఫ్ జిల్లా ఆర్గనైజర్ పొన్నాల. శిరీష రెడ్డి,తకళ్లపల్లి సర్పంచ్ జయపాల్ రెడ్డి, కల్లెడ సర్పంచ్ మహేశ్వర్ రావు ఎపియం వోదెల. గంగాధర్, సి.సి.శ్రీనివాస్,సంస్థ ప్రతినిధి గౌతమి,వి.ఓ.ఏ లు లత,నవత,కవిత, భవాని, భాగ్య, రేవతి, అధ్యక్షురాలు సునీత తో పాటు శిక్షణ తీసుకునే మహిళలు పాల్గొన్నారు.

## నేడు కాకతీయ కాలువ ద్వారా నీటి విడుదల

సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి

యాసంగి పంటకు 31 డిసెంబర్ 2023 సాయంత్రం 4.00 గంటలకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చే లోయర్ మానేరు డ్యామ్ నుండి ఆయకట్టు పరిధిలోని పంటలకు నీటి విడుదల చేయనున్నమని ఇరిగేషన్ సర్కిల్ -2 సూపరింటెండింగ్ ఇంజనీర్ పి. శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.మొదటి ఏడు రోజులు %ఎఎ% 146.00 టు 284.00 ఆయకట్టు పరిధి వరకు , తర్వాతి ఎనిమిది రోజులు 284.00 కింది ఆయకట్టుకు - ఈ విధంగా ఆన్ , ఆఫ్ పద్ధతిలో సాగునీరు ఇవ్వబడునని తెలిపారు.కావున ఆయకట్టు రైతులందరూ గమనించ వలసిన మరో విషయం ఏమనగా లోయర్ మేనేరు డ్యామ్, మిడ్ మానేరు లో గత సంవత్సరం కంటే ఈరోజు ఉన్న నీటి నిలువ తక్కువగా ఉండటం వలన మొత్తం స్టేజి 1అండ్ స్టేజి 2 యాసంగి పంటకు నీరు సరిపోయే పరిస్థితి లేకపోవటం వలన ఆయకట్టు రైతులు అరుతడి పంటలు వేసుకోవాల్సిందిగా కోరుచూ విలువైన సాగునీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకొని నీటిపారుదల శాఖతో సహకరించాలని విజ్ఞప్తి చేశారు .ప్రతి డిస్ట్రిబ్యూటరీ కి సంభందిచిన చివరి ఆయకట్టుకు నీరు సమృద్ధి గా అందే పరిస్థితి లేదు.. ఇది గమనించి రైతులు ఈ యాసంగిలో ఆరుతడి పంటలు వేసుకోగలరని కోరారు.

## శ్రీనివాస మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నగదు బహుమతులు

సూర్య, చొప్పదండి



చొప్పదండి ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థులు ఏర్పటు చేసిన శ్రీనివాస మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రథమ సంవత్సరంలో గణితంలో అధిక మార్కులు సాధించిన కె. చరిష్మా 150 /150, ఎస్ వన్య150/150, ఓ.సువిశాలు 150/150 ముగ్గురు విద్యార్థులకు1000 రూపాయల చొప్పున నగదు బహుమతి అందచేశారు. మ్యాథమెటిక్స్ శ్రీనివాస్ మెమోరియల్ ట్రస్ట్ తరఫున పూర్వ విద్యార్థులు హరిప్రసాద్, కుమార్ స్వామి, రమణారెడ్డి, పి రమేష్, బి హరి ప్రసాద్,డి సత్యనారాయణ, డి భాగ్యలక్ష్మి,సౌజన్య,మహేష్ బహుకరించారు. అలాగే బైపీసీలో టాపర్ వచ్చిన శశి,కామర్స్ లో టాపర్ అభిరామ్, హిస్టరీలో టాప్ వంశీ ముగ్గురికి ఒక్కొక్కరికి రూ.500 నగతు బహుమతి అందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎ. లక్ష్మణ్ కుమార్,ఎల్ కనకయ్య, ఈయన, ఎ.ఐలయ , మనోహర్ స్వామి, భరణి, రాజమౌళి, రాజశేఖర్, రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండరు ఆవిష్కరణ

సూర్య, చొప్పదండి



గత నాలుగు సంవత్సరాలుగా ప్రజలను బీమా గూర్చి చైతన్య పరుస్తు వారికి భీమా పాలసీ ఇప్పించి బరోసా కల్పిస్తున్న చొప్పదండి పట్టణానికి చెందిన జివితభీమా ఏజెంట్ పూదరి అనీల్ గౌడ్ ఆధ్వర్యంలో 2024 సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ చేతుల మీదుగా ఈ క్యాలెండర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్యజీవితంలో ఊహించని సంఘటన జరిగినప్పుడు కలిగే నష్టాన్ని కుటుంబం ఎదుర్కొనేందుకు ఎల్ఐసి పాలసీ ఉపయోగపడుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో ,చంద్రన్న ,బత్తిని రంజిత్, బుర్ర సంపత్, నాగార్జున, వెంకటేష్,ఎడ్ల సురేష్ ,ముద్దం చందు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన' ను సద్వినియోగం చేసుకోవాలి

### - దరఖాస్తుల స్వీకరణ పరిశీలించిన జువ్వాడి

సూర్య మల్లాపూర్



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు చేరువయ్యేందుకు నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని అర్హులైన ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంతో పాటు రాఘవపేట్, మొగిలిపేట్ గ్రామాల్లో శనివారం ప్రారంభించిన ప్రజాపాలన కార్యక్రమంలోని దరఖాస్తుల స్వీకరణ ను పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ప్రతీ వినతిపత్రాన్ని స్వీకరించాలని, అప్లికేషన్ ఫామ్ ల కొరత ఏర్పడకుండా ఉండేందుకు ముందస్తుగానే ఎక్కువ మొత్తంలో అందుబాటులో వుంచాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రాజశ్రీనివాస్, ఎంపివొ జగదీష్, ఎంపీపి కాటిపెల్లి సరోజన, జడ్పిటీసి సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటీసి లు ఆకుతోట రాజేష్, మరిపెల్లి సత్తమ్మ, గడ్డం శ్రీనివాస్ రెడ్డి ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధి దృష్ట్యా 18 అంశాల ఎజెండా ఆమోదం

**- సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల పట్టణ అభివృద్ధి దృష్ట్యా 18 అంశాలతో కూడిన యజెండాను ఆమోదించుకోవడం జరిగిందని మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి అన్నారు శనివారం సిరిసిల్ల మున్సిపల్ సర్వసభ్య సమావేశం చైర్ పర్సన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో 18 అంశాలతో కూడిన ఏజెండాను కౌన్సిల్ సభ్యులు చర్చించి ఆమోదించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ పార్కులు, జంక్షన్లు,సెంట్రల్ మీడియన్స్ గ్రీనరీ, వైకుంఠధామాలు, గ్రీనరీ, ప్రకృతి వనాలు మొదలగు పనుల నిర్వహణ నిమిత్తం టెండర్లు నిర్వహించాలని తీర్మానించినట్టు వెల్లడించారు.వివిధ వార్డులలో ఉన్న పవర్ బోర్ ల నిర్వహణతో పాటు రాజీవ్ నగర్ ప్రజల కోరిక మేరకు అంబా భవాని దేవాలయం కు ఇంటి నెంబర్ ను కేటాయించాలని తీర్మానించినట్లు వెల్లడించారు. ప్రత్యేక పారిశుధ్య నిర్వహణ పనులపై చర్చించి తీర్మానాలు చేయడం జరిగిందన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఇందిర నగర్ బి.వై నగర్ , పద్మా నగర్ ఏరియాలలో గల ప్రభుత్వ పట్ట భూములు పొందిన లబ్ధిదారులకు క్రయవిక్రయాలు చేసుకునే వీలు కల్పించేలా రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేసినట్లు మున్సిపల్ చైర్మన్ వివరించారు.



2018 లో సిరిసిల్ల మున్సిపల్ లో విలీనం చేయబడిన 7 విలీన గ్రామాలను తిరిగి గ్రామపంచాయతీలుగా కొనసాగించేలా పరిపాలన సౌలభ్యం కల్పించాలన్న ప్రతిపాదనలను ప్రభుత్వం వారికి పంపుతూ తీర్మానం చేయడం జరిగిందన్నారు.మహాలక్ష్మి పథకంలో భాగంగా బస్సులలో ప్రయాణించే ప్రయాణికుల సంఖ్య పెరిగింది కాబట్టి బస్సుల సంఖ్య పెంచాలని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీ ప్రకారం దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశామన్నారు. మహాలక్ష్మి పథకం వల్ల ఉపాధి దెబ్బతిన్న ఆటో కార్మికులకు ప్రభుత్వం ఇస్తానన్న నెలకు 1000 రూపాయల జీవనభృతి పదివేలకు పెంచాలని కోరుతూ తీర్మానం చేసే ప్రభుత్వానికి పంపించేందుకు నిర్ణయించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ , వైస్ చైర్మన్ మంచే శ్రీనివాస్, సెస్ ఎండి, సిరిసిల్ల ఆర్టీసీ డిపో మేనేజర్ , సెస్ డైరెక్టర్లు దార్నం లక్ష్మీనారాయణ, దిడ్డి రమాదేవి శ్రీనివాస్, కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ నియమాలు,సిగ్నల్స్ పై అవగాహన ఉండాలి

**-ట్రాఫిక్ ఆర్.ఎస్ రాజు**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ నియమాలు సిగ్నల్స్ పై అవగాహన కలిగి ఉండడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని సిరిసిల్ల ట్రాఫిక్ ఆర్ఎస్ రాజు అన్నారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు సిరిసిల్ల పట్టణంలోని సిద్దార్థ పాఠశాలలో సిరిసిల్ల టౌన్ పోలీస్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్,ట్రాఫిక్ సిగ్నల్స్, సైన్ బోర్డ్స్, మోటార్ వాహనాల చట్టం మొదలగు అంశాల మీద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఆర్.ఎస్ రాజు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ నియమాల మీద ,ట్రాఫిక్ సిగ్నల్స్ మీద అవగాహన ఉండాలని తద్వారా రోడ్ ప్రమాదాలను నియంత్రించవచ్చున్నారు. విద్యార్థిని విద్యార్థులు హెల్మెట్ వినియెగం, ట్రాఫిక్ నియమాలు, ట్రాఫిక్ సిగ్నల్స్ పై తమ తల్లిదండ్రులకు,బంధువులకు స్నేహితులకు,తోటి వారికి అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ నియమాల మీద పరీక్ష నిర్వహించి అందులో మొదటి ,రెండవ,మూడవ స్థానంలో నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సేఫర్ ఇండియన్ రోడ్,ఇండియన్ యూత్ సెక్యూర్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఓర్సూ,సిధార్థ పాఠశాల ప్రిన్సిపాల్ సుధాకర్, సిబ్బంది పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

**- జిల్లా ఆటో డ్రైవర్ల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు బోల్లి రామ్మోహన్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంతో ఉపాధి కోల్పోతున్న ఆటో డ్రైవర్ల కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఆటో డ్రైవర్ల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు బోల్లి రామ్మోహన్ కోరారు. ఈ మేరకు శనివారం సిరిసిల్ల మున్సిపల్ కౌన్సిలర్లకు ఆటో డ్రైవర్లు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా బొల్లి రామ్మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఆటోలకు గిరాకీ తగ్గిపోయిందన్నారు. దీంతో ఆటో డ్రైవర్ల కుటుంబాలు ఉపాధి లేక రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే ఆటో డ్రైవర్లకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, నెలసరి జీవన భృతి పదివేల రూపాయలు అందించాలని, ప్రమాద బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆటో డ్రైవర్లను ఆదుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు.ఈ సందర్భంగా సిరిసిల్ల మున్సిపల్ సభ్యులు ఆటో డ్రైవర్ల సంక్షేమం కోరుతూ తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్ జిందం కళా చక్రపాణి తో పాటు అందరూ వార్డు కౌన్సిలర్లకు ఆటో డ్రైవర్లు తమ వినతి పత్రాలను అందజేశారు.

## డిసెంబర్ 31 సాయంత్రం నుండి మండల వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

**- ఎస్సై మహేందర్**

**సూర్య బోయినపల్లి**



ఆనందోత్సాహాల మధ్య నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని మండల ప్రజలకు సూచించా రు.ఎస్సై మహేందర్. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేల, బోయినిపల్లి మండల పరిధిలోని ప్రజలు ప్రశాంతవంతమైన వాతవరణంలో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఎస్సై మహేందర్ అన్నారు. మీడియా సమావేశంలో మాట్లాడాతు. 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మండల కేంద్రాల్లో,గ్రామాల్లో పెట్రోలింగ్ ,డ్రంక్ డ్రైవ్ లు ముమ్మరంగా నిర్వహిచండం జరుగుతుందని ,ముఖ్యంగా ఈ వేడుకలను ప్రజలు అర్ధరాత్రి 12.30 గంటల లోపు ముగించుకోవాల్సి వుంటుందని తెలిపారు. డిసెంబర్ 31నాడు రాత్రి తీసుకోవలసిన జాగ్రత్తలకు సంబంధించి భద్రత, ప్రమాద నష్టనివారణ దృష్ట్యా పోలీసు వారు చేయు సూచనలు మైనర్, యువకులకు బైకులు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరగవచ్చు కావున తల్లిదండ్రులు మైనర్ యువకులకు బైకులు ఇవ్వరాదు పట్టుబడితే కేసులు నమోదు చేయడం జరుగుతుంది.అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. కావున అధిక వేగంతో వాహనాలు నడుపరాదు. మద్యం సేవించి వాహనాలు నడిపే వ్యక్తుల గురించి జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేయడం జరుగుతుంది తెలిపారు.ఈ నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యులతో ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఎస్సై మహేందర్ కోరారు.

## ప్రభుత్వ విప్ కు వినతి పత్రం

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం లాల్ సింగ్ తండా గ్రామపంచాయతీలో ప్రజాపాలన కార్య క్రమానికి హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను కలిసి పోడు భూముల సమస్యలు పరిష్కారం చేయాలనీ హక్కు పత్రాలు రాని గిరిజనులు అలాగే గిరిజనేతరులకు హక్కు పత్రాలు ఇవ్వాలని అక్రమ కేసులు ఎత్తివేయాలని ప్రజా సంఘాల వీర్నపల్లి మండలం ఎంపీటీసీల వరం అధ్యక్షులు మల్లారపు అరుణ్ కుమార్ అధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది.

## అర్హులైన వారితో దరఖాస్తు చేయించాలి

**- అదనపు కలెక్టర్ గౌతమి**

**సూర్య చందుర్తి**



ప్రజాపాలనలో కార్యక్రమంలో భాగంగా జనవరి 6 వ తేదీ వరకు అభయహస్తం ఆరు గ్యారంటీలు అర్హులైన ప్రతీ కుటుంబంతో దరఖాస్తు చేయించాలని జిల్లా అదనపు కలెక్టర్ పూజారి గౌతమి సూచించారు శనివారం రోజున చందుర్తి మండలంలోని రామారావుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలనలో దరఖాస్తు స్వీకరణ కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. దరఖాస్తుల స్వీకరణకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, దరఖాస్తుదా రులకు సందేహాలు ఉంటే హెల్ప్ డెస్క్ ద్వారా నివృత్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## ప్రజల వద్దకే ప్రభుత్వం వస్తుంది సమస్యలను పరిష్కరిస్తుంది

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య వీర్నపల్లి**



పరిపాలనను ప్రజల వద్దకు చేర్చాలనేది మా ప్రభుత్వ లక్ష్యం అందుకే ప్రజల వద్దకే ప్రభు త్వం వెళుతుందిని, సమ స్యలను పరిష్కరి స్తుందని ప్రభు త్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నా రు.

శనివారం వీర్నపల్లి మండలం లాల్ సింగ్ తండా గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని, ప్రజామోదంతో ప్రభుత్వం ఏర్పాటు కాగానే రెండు హామీలను అమలు చేశామని చెప్పారు. మిగిలిన గ్యారంటీలను కూడా అమలు చేయడానికే ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు.ఈ ప్రజా పాలన కార్యక్రమం గురువారం నుంచి జనవరి 6 వరకు జరుగుతాయని, అన్ని గ్రామాలు, పట్టణాల్లో వార్డుల వారీగా సభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులను అధికారులు స్వీకరిస్తారని చెప్పారు.అర్హులైన లబ్ధిదారుల దరికీ న్యాయం చేస్తామని నిస్సహాయులకు చేయూత అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం అని ఆయన అన్నారు.ప్రజలు నమ్మకంతో మాకు అవకాశం ఇచ్చారనీ,ప్రజల కష్ట సుఖాల్లో తోడుంటామని, ప్రభుత్వానికి ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలనీ కోరారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్య శ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంపు హామీని నెరవేర్చామని చెప్పారు.100 రోజుల్లో అర్హులకు 6 గ్యారంటీ లు అమలు చేస్తామన్నారు.చాలా వరకు పొడు భూముల సమస్యలు ఉన్నాయని, అర్హులకు పొడు భూమి పట్టాలు మంజూరు చేస్తాం అని అన్నారు.సిరిసిల్ల జిల్లా అభివృద్ధిపై ప్రజలు ప్రభుత్వం మరింది అభివృద్ధి లో వెనకబడు తుందని అపోహలు పెట్టుకోకూడదని, జిల్లా పరిధిలో అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు..



## మూడవ రోజు కొనసాగిన ప్రజా పాలన

**సూర్య సిరిసిల్ల టౌన్**

రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలు కోసం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం మూడో రోజు సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో పలు వార్డులలో సాగింది.ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రకటించగా అట్టి పథకాల అమలు కోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.మూడో రోజు మున్సిపల్ పరిధిలోని 20వ వార్డు నుండి 30 వ వార్డు వరకు వార్డు సభలు నిర్వహించారు.ఆరు గ్యారంటీలకు సంబంధించిన పథకాల అమలు కోసం అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజలకు వచ్చిన అనుమానాలను అధికారులు నివృత్తి చేస్తూ దరఖాస్తులను తీసుకున్నారు.

## ప్రమాదకర విద్యుత్ స్తంభాలను తొలగించండి.

**- సెస్ ఎండి కి వినతి పత్రం అందజేసిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొర్ర రవీందర్**

**సూర్య కోనరావుపేట**



చంద్రంపేట నుండి కొనరావుపేట మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న ప్రమాదకరమైన విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించాలని శనివారం సెస్ ఎండి కి కోనరావుపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొర్ర రవీందర్ వినతి పత్రం అందజేశారు.సెస్ ఎండి వెంటనే స్పందించి ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. వీరి వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్తీక్ గౌడ్ ఉన్నారు.

# కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వం.

## - ప్రభుత్వ విప్ ,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య - కథలాపూర్**

కాంగ్రెస్ అంటేనే పేదల సంక్షేమ ప్రభుత్వమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.శనివారం మండలంలోని భూషణ్ రావు పేట, అంబారిపేట గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ప్రజా పాలనను కోరుకునే ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు రాష్ట్ర ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఇచ్చినట్టుగానే రాష్ట్ర ప్రభుత్వ ప్రమాణ స్వీకారం రోజున ప్రభుత్వం కొలువు దీరిన 48 గంటల్లోనే తెలంగాణ ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల వైద్య సహాయం వంటి వాటిని అమలు చేశామన్నారు. మిగిత గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని



తెలిపారు.ఇప్పటి వరకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 4 కోట్ల జీరో టికెట్స్ జారీ చేయడం జరిగిందని అన్నారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు ప్రతి గ్రామ పంచాయతీలలో ప్రజా పాలన సభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. గ్రామంలో నిర్వహించే ప్రజాపాలన సభ ముగిసిన తరువాత కూడా ప్రజలు పంచాయతీ కార్యాలయంలో జనవరి 6 వరకు తమ దరఖాస్తు సమర్పించే అవకాశం ఉందని ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.నన్ను వేములవాడ ఎమ్మెల్యేగా గెలిపించిన మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ తప్పకుండా నెరవేరుస్తానని అన్నార. మండల ప్రజల చిరకాల వాంఛ అయిన కలికోట సూరమ్మ చెరువు పనులు మొదలు అవుతుయని అన్నారు.ఎల్.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీపీ జవ్వాజి రేవతి,సర్పంచులు కూన సులోచన - శ్రీనివాస్, గొప్ప శ్రీనివాస్, ఎంపిటిసి లు కొండ ఆంజనేయులు, వేముల గంగారాజం, తహ సిల్దార్ కుతుబ్ బుద్దిన్, ఎవో యోగిత, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్, పశు వైద్యాధికారి శ్రీని వాస్, కరెంట్ ఏ ఈ లు తదితరులు ఉన్నారు.

# 'ఖని' లో సింగరేణి సివిల్ కాంట్రాక్టర్ల మధ్య లొల్లి

## -ఓ టెండర్ విషయంలో వివాదం! -ఠాణా కు చేరిన పంచాయతీ

**సూర్య-గోదావరిఖని:**

ఇక్కడి సింగరేణి సంస్థకు చెందిన రామగుండం ఏరియా-1 పరిధిలో సివిల్ కాంట్రాక్ట్ పనులు నిర్వహించే కాంట్రాక్టర్ల మధ్య నెలకొన్న అంతర్గత వివాదం కాస్త శనివారం ఓ కాంట్రాక్టర్ ఇంటి వద్దకు వెళ్లి ఏకంగా 20 మంది కాంట్రాక్టర్లు గొడవ చేసినట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళ్తే స్థానిక సింగరేణి ప్రైమరీ పాఠశాల మరమ్మతు పనులకు సంబంధించి యాజమాన్యం సివిల్ కాంట్రాక్టర్ల వద్ద నుంచి ఆన్ లైన్ ద్వారా టెండర్లను పిలిచింది. ఇట్టి పనులు చేపట్టేందుకు స్థానిక కాంట్రాక్టర్లు సిండికేట్ గా ఏర్పడగా, ఇట్టి సిండికేట్ ను విభేదించి వీరగంటి నరేందర్, సిహెచ్.విజయ్ కుమార్, మారం సమ్మయ్య, నరేష్ అనే కాంట్రాక్టర్లు ఆన్లైన్ లో టెండర్లు దాఖలు చేశారు. ఈ విషయం తెలుసుకున్న సిండికేట్



కాంట్రాక్టర్లు ఆ నలుగురు కాంట్రాక్టర్లు దాఖలు చేసిన టెండర్లను వాపసు తీసుకోవాలని ఒత్తిడి తీసుకు వచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఈ నలుగురు కాంట్రాక్టర్లు అసోసియేషన్ వారికి అందుబాటులోకి రాకపోవడంతో అందరూ కలిసి శనివారం వారి ఇండ్ల వద్దకు వెళ్లి, అసోసియేషన్ నిబంధనలో కట్టుబడి ఉండాలని కోరగా, ఆ నలుగురు కాంట్రాక్టర్లు మాత్రం తమ ఇండ్లపై దాడికి వచ్చారంటూ ఆరోపిస్తున్నారు. వాస్తవంగా నరేందర్ అనే కాంట్రాక్టర్ ఇట్టి కాంట్రాక్టర్లకు సంబంధించిన అసోసియేషన్ లో ఉపాధ్యక్షులుగా ఉన్నప్పటికీ అసోసియేషన్ నియమ నిబంధనలు పాటించలేదనే ఆరోపణ ఉంది. అసోసియేషన్ సంబంధించిన కొన్ని డబ్బులను కూడా నరేందర్ చెల్లించాల్సి ఉండగా, అట్టి డబ్బులను ఎగ్గొట్టేందుకే గొడవ జరిగిందంటూ చిత్రీకరిస్తున్నాడని అసోసియేషన్ అధ్యక్షులు రాయలింగు చెపుతుండడం కొసమెరుపు. కాంట్రాక్టర్ నరేందర్ తల్లి తమ కొడుకు ఇంట్లో లేని సమయంలో ఇంటి పైకి దాడి చేసేందుకు కాంట్రాక్టర్లు వచ్చారంటూ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సింగరేణి సివిల్ కాంట్రాక్టర్ ల పంచాయతీ ఠాణా కు చెరుకుంది.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీకి

# ఫ్లెక్సీ ఏర్పాటు చేయకపోవడం బాధాకరం

## - జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణికి ఫ్లెక్సీ ఏర్పాటు చేయకపోవడం బాధాకరం అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం జగిత్యాల రూరల్ మండలానికి చెందిన 21 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి షాది ముభారాక్ ద్వారా మంజూరైన 21 లక్షల 4236 వేల రూపాయల విలువగల చెక్కులను,అర్బన్ మండలానికి చెందిన 4 గురు ఆడబిడ్డలకు 4 లక్షల రూపాయల చెక్కులను జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జెడ్పీ చైర్మన్ దావా వసంత సురేష్ తో కలిసి అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసిఆర్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు కళ్యాణ లక్ష్మి పథకం అమలు చేయడం జరిగిందని అన్నారు. నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన అధికారులు కళ్యాణ లక్ష్మి పథకం చెక్కుల పంపిణీ లో అధికారులు స్టేజి ఫ్లెక్సీ పెట్టకపోవడం,అధికార పార్టీ నాయకుల ఒత్తిడి ప్రధాన కారణమన్నారు. కళ్యాణ లక్ష్మి పథకం లో నేను స్వయంగా మహిళల కు ఇచ్చే చీర కానుకను యాదావిదిగా కొనసాగిస్తా మన్నారు. డిసెంబర్ 9 నుండి పెళ్లి అయిన



మహిళలు అందరికీ శుభమస్తు పథకం ,తులం బంగారం అమలు చేయాలన్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులను రద్దు చేస్తామన్నారని దాన్ని ప్రభుత్వం అమలు చేయాలన్నారు. ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని పేర్కొన్నారు. డిగ్రీ చదివే ప్రతి మహిళ కు స్కూటీ ఇస్తామని అన్నారని ఇవ్వాలని,నిరుద్యోగులకు నిరుద్యోగులకు భృతి ఇస్తామని అన్నారని వాటి అమలుపై స్పందించా లన్నారు.ప్రజా పాలన దరఖాస్తులు దళారులకు అనుకూలంగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 13 లక్షలు, నియోజకవర్గం లో 13 వేల మందికి కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా లబ్ది పొందారన్నారు. జెడ్పీ చైర్మెన్ మాట్లాడుతూ ఆడబిడ్డకు ఎమ్మెల్యే గారు సొంత ఖర్చులతో కానుక ఇవ్వడాన్ని అధికార పార్టీ నాయకులు తప్పు బట్టడం చాలా బాధాకరం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కళ్యాణ మస్తు కార్యక్రమంలో ఒక లక్ష, తులం బంగారం ఇస్తామని చెప్పారని అమలు చేయాలని అన్నారు. రాష్ట్రంలో పొలాలు సాగు చేస్తున్నారు రైతు బంధు పథకం ఇంకా అమలు కావడం లేదన్నారు.రేషన్ కార్డ్ మంజూరు చేసిన తర్వాత ప్రజా పాలన పెడితే బాగుండే దన్నారు. నేడు దరఖాస్తులు అందరికీ అందుబాటులో లేక పోవడం కూడా ప్రజలను గందర గోళం కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్ర ˇమంలో జెడ్పీటీసీ మహేష్ , ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్,మాజీ ఏ యం సి ఛైర్మెన్ దామోదర్ రావు,మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం, సర్పంచులు ఫోరం చెరుకు జాన్, సర్పంచులు తిరుపతి, ప్రవీణ్, మహేశ్వర రావు, సరోజన మల్లారెడ్డి, సత్తమ్మ గంగారాం, తిరుపతి, గంగ నర్సు రాజన్న,మమత సతీష్ , ప్రభాకర్, అంజయ్య, స్వప్న రాజేశ్వర రెడ్డి, నారాయణ, ఎంపీటీసీ లు లక్ష్మి శంకర్, సురేందర్ రెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ సురేందర్,ఉప సర్పంచ్ గంగాధర్ యకులు ఆనంద్ రావు, రాజీరెడ్డి, శేఖర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శిశు గృహ నుండి శిశువు దత్తత

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ శిశు గృహ నుండి 4 నెలల శిశువును దత్తతకు ఇచ్చారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా హైదరా



బాదుకు చెందిన పిల్లలు లేని దంపతులకు ఈ దత్తత కార్యక్రమం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ద్వారా పిల్లలను దత్తత తీసుకోవాలని ఇది చట్టబద్ధమైన ప్రక్రియ అని అన్నారు. చట్టబద్ధమైన దత్తత ద్వారా భవిష్యత్తులో దత్తత తల్లిదండ్రులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తవని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, సిడబ్ల్యుసి చైర్ పర్సన్ ధనలక్ష్మి, డిసిపిఓ శాంత, ఐసిపిఎస్ సిబ్బంది తిరుపతి, రాజేష్, రాజ్ కుమార్, రమేష్ పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తుల నమోదులో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రజాపాలన అభయహస్తం 6 గ్యారంటీల ధరఖాస్తుల నమోదు సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికా రులకు సూచించారు. శనివారం జిల్లా



కేంద్రంలోని రాంనగర్ 37 వ డివిజన్ లో నిర్వహించిన ప్రజాపాలన అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన అభయహస్తం 6 గ్యారంటీ కార్యక్రమం ద్వారా దరఖాస్తులను సమర్పించడానికి వచ్చే ప్రజలకు దరఖాస్తు నమోదులో అవగాహన కల్పించడం తో పాటు సహకారాన్ని అందించాలని సూచించారు. కేంద్రాల వద్ద వృద్ధులు, మహిళల కొరకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయాలని, శామియాణలు,కూర్చీలు ఇతర మౌలిక వసతులను కల్పించాలని తెలిపారు. కేంద్రాలకు వచ్చి సమర్పించే ప్రతి దరఖాస్తును తీసుకోవాలని, దరఖాస్తులను తిరస్కరించడానికి వీలు లేదని ఆమె పేర్కోన్నారు. కేంద్రానికి వచ్చిన మహిళలతో దరఖాస్తుల పంపిణీ, నమోదు మరియు వారి సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణి, కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తదితరులు పాల్గోన్నారు.

## డిసెంబర్ 31 నాడు తీగల వంతెన, లోయర్ మానేరు డాం కట్టపైకి వెళ్ళుట నిషేధం

### - కరీంనగర్ పోలీసు కమీషనర్ అభిషేక్ మొహంతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ కమీషనరేటులో డిసెంబర్ 31 నాడు నూతన సంవత్సర కోసం జరుపుకునే వేడుకల సందర్బంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కరీంనగర్ పోలీసులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. దానిలో భాగంగా 31 వ తేదీ ఆదివారం సాయంత్రం 06:00 గంటల నుండి జనవరి 01 వ తేదీ సోమవారం ఉదయం 05:00 గంటల వరకు కరీంనగర్ పట్టణ శివారులోని తీగల వంతెన, లోయర్ మానేరు డాం కట్టపైకి వెళ్ళుటకు అనుమతించబోమని, అక్కడ వేడుకల నిర్వహించుట నిషేదించడమైనదని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐ.పి.ఎస్ శనివారంనాడు ఒక ప్రకటనలో తెలిపారు . వాహనదారులు ఈ విషయాన్నీ గమనించి ఇతర మార్గాల్లో వెళ్లాలన్నారు. అంతేకాకుండా రోడ్లమీద కూడా ఎటువంటి వేడుకలు నిర్వహించుటకుగాని, డీజే లను వినియోగించడం, బైక్ సైలెన్సర్లను మార్చి శబ్దకాలుష్యం చేస్తూ రోడ్లపై తిరగడం, ట్రిపుల్ రైడింగ్ చేయటం వంటి వాటికి అనుమతి లేదని ప్రజలు గుర్తించాలన్నారు. మద్యం సేవించి వాహనము నడుపుతూ పట్టుబడినా, ఎవరైనా ముందస్తు అనుమతులు లేకుండా, జనసముహముగా ఏర్పడి కార్యక్రమాలు గాని, ప్రైవేట్ పార్టీలుగాని నిర్వహించినా లేదా చట్ట వ్యతిరేక, అసాంఘీక కార్యకలాపాలు మరియు ప్రజా శాంతికి భంగం కలిగించే చర్యలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం చాలా కఠినంగా వ్యవహరించడంతోపాటు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పై విషయాన్ని దృష్టిలో ఉంచుకొని కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని ప్రజలు ప్రశాంత వాతావరణంలో చట్ట పరిధిలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించు కోవాలని సూచించారు.

# ప్రతిభను ప్రదర్శించేందుకు యువజనోత్సవాలు చక్కటి వేదికలు...

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

యువతీ, యువకులు తమలోని ప్రతిభను ప్రదర్శించేందుకు యువజనోత్సవాలు చక్కటి వేదికగా నిలుస్తాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు. శనివారం స్థానిక అమర్ చంద్ కళ్యాణ మండపంలో యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాల ముగింపు కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ పాల్గొన్నారు. శనివారం ఉదయం నిర్వహించిన యువజనోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో సాంస్కృతిక పోటీలను జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్ స్వామీ వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. సాయంత్రం నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ పాల్గొని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 12వ తేదీన స్వామి వివేకానంద చేసిన సేవలకు గుర్తుగా వారి జన్మదినాన్ని జాతీయ యువజన దినోత్సవంగా పలు కార్యక్రమాలు చేపట్టి యువతకు క్రీడా,



సాంస్కృతిక పోటీలను జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో నిర్వహిస్తున్నదని, ఇందులో భాగంగానే ఈ రోజు జిల్లా స్థాయి పోటీలు నిర్వహించామని అన్నారు. స్వామి వివేకానంద యువతకు దిశా నిర్దేశం చేశారని, వారి ఆశయ సాధనకు పాటుపడాలని తెలిపారు. భవిష్యత్తులో మనం ఏమి కావాలి అనే లక్ష్యాన్ని ఏర్పరచుకొని సాధనకు పట్టుదలతో కృషి చేయాలని, సాధించగలమనే భావన, కృషి, పట్టుదల ఉంటే తిరుగులేని తమ శక్తితో వ్యక్తిత్వంగాను, సామాజికంగా ఎదగవచ్చని తెలిపారు. యువకులు తమ ప్రతిభను ప్రదర్శించి రాష్ట్ర, జాతీయస్థాయిలో నిర్వహించే పోటీలలో సైతం రానించి మన పెద్దపల్లి జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలని అదనపు కలెక్టర్ ఆకాంక్షించారు. మన ప్రాంత సాంస్కృతిక కళలు, సంప్రదాయా లను మనమంతా కాపాడుకోవాలని, దానికోసం ప్రభుత్వం తరపున అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సురేష్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కమిటీని ఏర్పాటు చేసి జాతీయత ఉట్టిపడేలా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, జిల్లా స్థాయి పోటీలలో గెలుపొంది మొదటి స్థానంలో నిలిచిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని, రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా ప్రతిభను చాటి జిల్లాకు పేరు తీసుకొని రావాలని తెలిపారు. అనంతరం జానపద నృత్య, గేయ పోటీలలో గెలుపొందిన వారికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మెమెంటోలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా జాతీయ అవార్డు గ్రహీతలు ఈదునురి శంకర్, కొండా రవి, కె. ఆంజనేయులు ఎస్ కనకయ్య, నరసింగం వ్యవహరించగా కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దిక్కులేని దీన స్థితిలో నిరుపేద కుటుంబం

**- సాయం కోసం ఎదురు చూపులు**

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన పిట్టల రమేష్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు.అతనికి భార్య రేణుక ఇద్దరు పిల్లలు కూతురు శరణ్య,కుమారుడు శరత్ ఉన్నారు.గతంలో మృతుడి కుటుంబం గుడిసె లో నివసించ గా ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదంలో గుడిసె కాలి పోయింది.దీంతో ప్రస్తుతం టార్పాలిన్ కవర్లు వేసుకుని అట్టి కవరు కింద రేణుక తన పిల్లలతో నివసిస్తుంది. కుటుంబం పెద్దని కోల్పోవటం తో పిల్లలు అనాథలు గా మిగిలి పోయారు.కూలి చేసుకుని జీవించే కుటుంబానికి గుంట స్థలం కూడా లేకపోవటంతో కుటుంబం అధ్వాన్నంగా మారింది.విషయం తెలుసుకున్న ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు కీసరి శ్రీనివాస్ బాధిత కుటుంబానికి 50 కిలోల రైస్ బ్యాగ్ లను ఇచ్చి భరోసా నిచ్చారు.ఈ కుటుంబాన్ని ప్రభుత్వం, ఎవరైనా దాతలు ఆర్థిక సాయం అందించి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు.

## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**సూర్య మేడిపల్లి/భీమారం**



రెండు మండలాల ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని మేడిపల్లి ఎస్ ఐ శ్యామ్ రాజ్ శనివారం రోజు మండల ప్రజలను కోరారు.పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ క్రొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ బైక్ రైడింగ్ లు,త్రిబుల్ రైడింగ్ లు చేయటం మద్యం తాగి వాహనాలు నడపటం వంటి చట్ట వ్యతిరేఖ కార్య క్రమాలకు పాల్పడితే చట్ట పరంగా కటిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు.ముఖ్యంగా యువత అతిగా మద్యం సేవించి వాహనాలపై తిరుగుతూ ప్రమాదాలకు గురికావద్దని హితవు పలికారు.

## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**- ఏసిపి జీవన్ రెడ్డి**

**సూర్య, హుజురాబాద్**



నూతన సంవత్సర వేడుకలు ప్రజలు, ముఖ్యంగా యువకులు ప్రశాంతంగా జరుపుకోవాలని హుజురాబాద్ ఏసిపి ఎల్. జీవన్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా యువత డిసెంబర్ 31 న రాత్రి మద్యం సేవించి వాహనాలు నడపరాదని అన్నారు. ఇంతే కాకుండా ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదని అన్నారు. అజాగ్రత్తగా వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతాయని, ఈ ప్రమాదంలో అమాయకుల ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా మద్యం సేవించి నడిపే వారి వాహనాలకే ప్రమాదాలు జరుగుతున్నాయని, అందువల్ల ప్రజలు మద్యం సేవించిన తర్వాత వాహనాల నడపరాదని అన్నారు. కుటుంబ క్షేమం కోసం మద్యం సేవించేవారు ఆలోచించాలని ఆయన కోరారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని హుజురాబాద్ డివిజన్ పరిధిలో ఎవరైనా కార్యక్రమాలు నిర్వహించాలంటే ముందస్తుగా అనుమతి పోలీస్ వారి నుండి తీసుకోవాలని పేర్కొన్నారు. ఎవరైనా అనుమతి లేకుండా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించిన వారిపై కేసులు పెట్టడం జరుగుతుందని అన్నారు. హుజురాబాద్ డివిజన్ లో బెల్ట్ షాపులను మూసి వేయడం జరిగిందని, మద్యం షాపుల వారు కూడా ప్రభుత్వం నిర్ణయించిన సమయం వరకే మద్యం విక్రయించాలని ఆయన అన్నారు. ఎవరైనా ప్రభుత్వం సూచించిన సమయం తర్వాత మద్యం విక్రయించినట్లు తమ దృష్టికి వస్తే వారి షాప్ సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారి వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నందున వాటిని అరి కట్టడం కోసం పట్టణంలోని పలుచోట్ల చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో సంతోషంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ టౌన్ సిఐ బొల్లం రమేష్, జమ్మికుంట టౌన్ రూరల్ సీఐలు బర్పాటి రమేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## సాయి జీనియస్ హైస్కూల్లో ఘనంగా నిర్వహించిన ప్రొఫెషనల్ డే

**సూర్య,కోరుట్ల టౌన్**



పట్టణంలోని సాయి జీనియస్ హైస్కూల్లో శనివారం ప్రొఫెషనల్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ వృత్తుల వేషధారణలతో అందంగా ముస్తాబై అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మన దైనందిన జీవితంలో ఉండే మనకు ఉపయోగపడే వృత్తులైనా రైతులు,వడ్రంగి,చేతివృత్తులు చేనేత, ప్లంబర్, మెకానిక్, ఎలక్ట్రికల్స్, కర్మచారులు, గౌడ్స్,డాక్టర్స్,టీచర్స్ వివిధ రకాల వృత్తుల వేషధారణలతో వచ్చి తమ తల్లిదండ్రులు దైనందిన కార్యక్రమంలో చేసే పనులు కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రమేష్ చౌకి మాట్లాడుతూ విద్యార్థులకు సామాజిక అవసరాలపై అవగాహనలో భాగంగా వివిధ వృత్తుల గురించి వారు పడే కష్టాల గురించి విద్యార్థులకు వివరించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని అందువల్ల విద్యార్థులు తల్లిదండ్రులు చేసే వృత్తిపై అవగాహన కలిగి ఉంటారని తద్వారా భవిష్యత్తులో మంచి వృత్తిని ఎన్నుకొని జీవితంలో మంచిగా స్థిరపడాలని ఆకాంక్షించారు.విద్యార్థులు కూడా రైతుల వృత్తి అలాగే వ్యవసాయంలో ఉన్న కష్టనష్టాలను పూసగుచ్చినట్లు వివరించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ఉపాధ్యాయులకు పాఠశాల యాజమాన్యం అభినందించి అందంగా ముస్తాబయి వచ్చిన విద్యార్థులకు ఈ కార్యక్రమంలో బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ చౌకి సుధా, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు...

## 9,10వ వార్డులో ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ

**సూర్య,కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలోని కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్ లో 9,10వ వార్డుల ప్రజాపాలన అభయహస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు వీరితో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్,పట్టణ 9వార్డు ఇంచార్జి వీరబత్తిని ధశరథం,కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ పట్టణ కిసాన్ సెల్ అధ్యక్షుడు శ్రీరాముల అమరేంధర్, కాంగ్రెస్ నాయకులు నేమూరి భూమయ్య,అయిండ్ల గణేష్, డాక్టర్ రమేష్,గడ్డం సాయికృష్ణ, శ్రీరాముల రవి,అధికారులు,ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు..



## సిరిసిల్లా సెర్ప్ డీపీఎం నర్సయ్య కి నివాళులు అర్పించిన సెర్ప్ సిబ్బంది

**సూర్య జగిత్యాల**



అనారోగ్యంతో మరణించిన సిరిసిల్ల సెర్ప్ డీపీఎం నర్సయ్య కి జిల్లా సెర్ప్ కార్యాలయంలో, జగిత్యాల, మెడిపల్లి మండల సెర్ప్ కార్యాలయాల్లో శనివారం ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఉమ్మడి జిల్లాలో జగిత్యాల, మెట్ పల్లి ఏరియాల్లో వెలుగు ఎపియం గా సమర్థవంతంగా విధులు నిర్వహించి మన్ననలను పొందినారని, సిబ్బందికి, మహిళ సంఘాల అభివృద్ధి కి పాటుపడినారని సిబ్బంది కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో ఎపిడి ఎస్.సుదీర్, డీపీఎంలు మాణిక్ రెడ్డి, విజయ భారతి, వెంకటేష్,మల్లేశం,ఎపియం లు హుస్సేన్, రమ,భాగ్య,జగిత్యాల మండల ఎపియం వి.గంగాధర్, మేడిపల్లి ఎపియం జి.అశోక్,జిల్లా డియం.జి. యం.దాస్,సత్యం, గంగారాం, రవిందర్, శ్రీనివాస్, మరియా, రాజు,శ్రీను,రత్నాకర్ పలువురు సిబ్బంది హాజరయ్యారు.

## ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఎన్నికల సన్నాహ సమావేశం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ నియోజకవర్గంలో ఎంఆర్పిఎస్, వికలాంగుల హక్కుల పోరాట సమితి, మహాజన సోషలిస్టు పార్టీ మండల కమిటీలను ఎన్నుకొనుటకు సన్నాహక సమావేశం శనివారం హుజురాబాద్ లో ఎమ్మార్పీఎస్ కార్యాలయం జరిగినట్లు మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవునూరి రవీందర్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని హుజురాబాద్ మండల కమిటీ జనవరి 2న , వీణవంక మండల కమిటీ జనవరి 3న, జమ్మికుంట, వీణవంక మండలం జనవరి 5న, ఇల్లంతకుంట మండలాల్లో కమిటీల ఎన్నికలు జరుగుతాయని అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రుద్రారపు రామచంద్రం, డాక్టర్ తడికమళ్ళ శేఖర్, ఎర్ర ఆదిత్య, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి అంబాల రాజు, రుద్రారపు రవితేజ తదితరులు పాల్గొన్నారు.




## ఆర్ కె గ్రూప్ విద్యాసంస్థల క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య జగిత్యాల అర్బన్:**

జిల్లా కేంద్రంలోని %=ఖ% గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ %ూతీఱ చీూ౦% జూనియర్ కళాశాల 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను శనివారం ఆవిష్కరించారు. ఆర్.కే , ఎన్ ఎస్ వి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ యాద రామకృష్ణ నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించి సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పల్లెర్ల నరేష్, వివిధ కళాశాలలకు చెందిన ప్రిన్సిపాల్ లు , అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ప్రజాపాలన సెంటర్ ను పర్యవేక్షించిన ఎమ్మెల్యే

**సూర్య,కోరుట్ల టౌన్**



శనివారం కోరుట్ల పట్టణంలోని 15వ వార్డ్ హాజీపూర ఉర్దూగర్ లో ప్రజాపాలన సెంటర్ ను పర్యవేక్షించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీది పవన్, మున్సిపల్ కమీషనర్ టి. రాజేశ్వర్,వార్డ్ కౌన్సిలర్ ఆడెపు కమలమధు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# లీగల్ సర్వీసెస్ అథారిటీపై అవగాహన పెంచుకోవాలి

## - ప్రిన్సిపల్ జిల్లా, సెషన్స్ జడ్జి కం చైర్మన్, లీగల్ సర్వీసెస్ అథారిటీ డి.హేమంత్ కుమార్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

లీగల్ సర్వీస్ అథారిటీ అందించే ఉచిత న్యాయ సేవలపై అవగాహన పెంచుకోవా లని, సామాన్య ప్రజలకు సైతం లీగల్ సర్వీస్ అథారిటీ గురించి తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలని ప్రిన్సిపల్ జిల్లా, సెషన్స్ జడ్జి కం చైర్మన్, లీగల్ సర్వీసెస్ అథారిటీ డి.హేమంత్ కుమార్ అన్నారు. శనివారం పెద్దపల్లిలోని రంగంపల్లి కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జిల్లా అండ్ సెషన్స్ జడ్జి కం చైర్మన్, లీగల్ సర్వీసెస్ అథారిటీ డి.హేమంత్ కుమార్, లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి ఎం.అర్జున్ లతో కలిసి పాల్గొన్నారు. లోక్ ఆథాలత్ కేసులో వచ్చిన వివిధ కేసులను పరిశీలించారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పకుండా పాటించాలని, మద్యం తాగి వాహనాలు నడపడం నేరమని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపిన వాహనదారులకు, ఓపెన్ డ్రింక్ చేసిన వారికి జరిమానాలు విధించినట్లు తెలిపారు. ఈ లోక్ అదాలత్ లో పలు క్రిమినల్, చెక్ బౌన్స్ , కుటుంబ తగాదాలు, భార్యాభర్తల




వివాదాలు కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు సంబంధించి కేసులను పరిష్కరించినట్లు కోర్టు అధికారులు తెలిపారు. ప్రిన్సిపల్ జిల్లా అండ్ సెషన్స్ జడ్జి కం చైర్మన్, లీగల్ సర్వీసెస్ అథారిటీ డి.హేమంత్ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కు ప్రకారం దేశంలోని ప్రతి పౌరుడికి ఉచిత న్యాయ సేవలు అందించే దిశగా లీగల్ సర్వీసెస్ అథారిటీని 1987 చట్టం ప్రకారం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. దేశంలో ఉన్న పౌరులందరికీ న్యాయ సేవలు అందించాలని లక్ష్యంతో లీగల్ సర్వీస్ అథారిటీ ఏర్పాటు చేశారని, దేశాన్ని నడిపే నాయకులు, ఉన్నతాధికారులు,అధికారులు సిబ్బంది, ప్రజలు అంతా వ్యవస్థలో భాగ్యమేనని, దేశ ప్రధాని నుంచి సామాన్యుడి వరకు అందరికీ సమాన హక్కులు ఉంటాయని, ప్రతి ఒక్కరికి అవసరమైన సమయంలో న్యాయ సేవలు అందించాలని రాజ్యాంగం హక్కుగా కల్పించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్. భాస్కర్, కార్యదర్శి రెడ్డి శంకర్, వైస్ ప్రెసిడెంట్ డివిఎస్ మూర్తి, సంయుక్త కార్యదర్శి కే. వాసు, గ్రంథాలయ కార్యదర్శి బి.సంతోష్ కుమార్, క్రీడా సాంస్కృతిక కార్యదర్శి సత్యనారాయణ, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ డివి రమణారెడ్డి, జూనియర్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు కే .శ్రీధర్, బి .గణేష్, వీ రమేష్, ఇతర న్యాయవాదులు వి. తిరుపతి రావు,అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్ టి. జ్యోతి, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్, లయన్స్ క్లబ్ సభ్యులు వెంకటేశ్వర రావు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ మస్తాన్ వలి, ఇండియన్, యూనియన్ బ్యాంకు అధికారులు, కక్షిదారులు, పల్లవి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన లో పాల్గొన్న నర్సింగరావు, కృష్ణారావు

**సూర్య ఇబ్రహీంపట్నం**

మండలం లోని డబ్బా, ఎర్ద %శీ%డి, తిమ్మాపూర్ గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన గ్రామసభల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి నర్సింగరావు, కృష్ణారావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినటువంటి ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో భాగంగా ఈ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా డబ్బా గ్రామానికి చెందిన రమ్య అనే కబడి ప్లేయర్ కు ఉన్నత స్థానంలో కబడ్డీ ఆడటానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని తెలుసుకొని 4000 రూపాయల నగదు రమ్యకు కృష్ణారావు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లింగంపెల్లి గంగాధర్, మాజీ ఉపసర్పంచులు భూస రాజేశ్వర్, సల్ల సునీల్, జాన శంకర్, జెట్టి లింగం, లక్కిడి నర్సక్క, అలాల వెంకట్, భాస్కర్, దుద్దుల లింగన్న, తదితరులు పాల్గొన్నారు

## డిసెంబర్ 31 సందర్భంగా మద్యం సేవించి రోడ్లపై తిరిగితే కఠిన చర్యలు

**- ఎస్ ఐ ఉపేంద్ర చారి**

**సూర్య, చొప్పదండి**



డిసెంబర్ 31 సందర్భంగా చొప్పదండి మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని చొప్పదండి ఎస్ఐ ఉపేంద్రచారి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ డిసెంబర్ 31 రోజు సాయంత్రం నుండి మండలంలో స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేయడం జరుగుతుందని తెలిపారు.డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరకిన వారి బైక్ లను సీజ్ చేయడం జరుగుతుందని,మైనర్స్ కి బైకులు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరగే అవకాశం ఉంటుందని తల్లిదండ్రులు మైనర్ పిల్లలకి బైకులు ఇవ్వరాదు అని హెచ్చరించారు. మైనర్లు పట్టుబడితే బైక్ లు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా యువత బైక్ లపై ట్రిపుల్ రైడింగ్ గానీ రాష్ డ్రైవింగ్ గానీ చేసి ప్రమాదాల బారిన పడకూడదని తెలియజేశారు. బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాము అని చెప్పారు.డిజేలు ఏర్పాటు చేసిన వాటిపై కేసులను నమోదు చేసి డీజే లు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యులతో ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని సూచించారు.

## ఆనందోత్సాహాల మధ్య నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకుందాం

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆనందోత్సాహాల మధ్య నూతన సంవత్సర వేడుకలు ప్రతి ఒక్కరు నిర్వహించుకోవాలని కమాన్పూర్ ఎస్ఐ రాములు అన్నారు. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కమాన్పూర్ మండల పరిధిలో పెట్రోలింగ్ , డ్రంక్ డ్రైవ్ లు ముమ్మరంగా నిర్వహించడం జరుగుతుందని , ముఖ్యంగా ఈ వేడుకలను ప్రజలు తమ ఇండ్ల వద్దే ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకోవాలని ఎస్ఐ రాములు తెలిపారు. మైనర్, యువకులకు బైకులు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరగవచ్చు కావున తల్లిదండ్రులు మైనర్ యువకులకు బైకులు ఇవ్వరాదని, పట్టుబడితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని, అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది కావున అధిక వేగంతో వాహనాలు నడుపరాదని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వ్యక్తుల గురించి జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేయడం జరుగుతుందని, అధిక శబ్దాలను చేస్తూ అజాగ్రత్తగా వాహనాలు నడుపరాదని, అది మీ ప్రాణాలకే ప్రమాదం అని అన్నారు. గుంపులు గుంపులుగా రోడ్లపై కేకలు వేస్తూ తిరగడం మరియు వాహనాలతో ర్యాలిగా వెళ్లడం చేయరాదని, రోడ్లపై టపాసులు, మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదని అన్నారు. డీజే లు నిషేధించడం జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా డీజే లు వాడినట్లు అయితే సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాత్రి సమయాల్లో త్రిబుల్ రైడింగ్ ,సైలెన్సర్ లను తీసేసి వాహనాలు నడుపుతూ శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వాహనాలు సీజ్ చేస్తామన్నారు. బహిరంగ ప్రదేశంలో మద్యపానం నిషేధించబడిందని, బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పోలీస్ శాఖ తీసుకునే ముందస్తు రక్షణ చర్యలకు ప్రజలు,సంపూర్ణమైన సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యులతో ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఎస్ఐ రాములు తెలిపారు.

## గురుకుల పాఠశాల, కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య జగిత్యాల**

తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల/కళాశాలలో 2024-2025 సంవత్సరానికి గాను 5 వ తరగతిలో ప్రవేశానికి ఆన్ లైన్ లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పొలిపాక సునీత శనివారం పత్రిక ప్రకటనలో తెలిపారు.ఈ సంవత్సరం నాలుగవ తరగతి చదువుతున్న ఎస్సీ ,ఎస్టీ ,బీసీ , జనరల్ విద్యార్థులు అర్హులని తెలిపారు.100రూపాయలు పరీక్ష రుసుము ఆన్ లైన్ లో చెల్లించి http://tgcet.cgg.gov.in సైట్ నందు జనవరి 6వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు . ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11వ తేదీన ఉంటుందన్నారు అలాగే ఇంటర్మీడియట్ 2024- 2025 ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ ,బైపీసీ, ఎం ఇ సి గ్రూపుల్లో ప్రవేశం కొరకు అడ్మిషన్ చేసుకోవాలని కోరారు. ఈ సంవత్సరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు అర్హులని తెలిపారు. ప్రవేశం కొరకు జనవరి 15వ తేదీలోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## ప్రజా పాలన పర్యవేక్షించిన ఎమ్మెల్యే

**సూర్య, మెట్ పల్లి టౌన్**

పట్టణంలోని పదవ వార్డులో శనివారం జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను అందరూ సద్వినియోగపరచుకోవాలని ప్రజలను కోరారు. వార్డు సభ్యులు వార్డులో పాఠశాలలు ఉన్నందున రహదారి గుండా వచ్చే వాహనాలు అత్యధికంగా రావడం వలన స్కూల్ బస్సులు మరియు వార్డు సభ్యులకు అసౌకర్యంగా ఉందని దానిని గమనించాలని కోరారు. అలాగే నిరుపేద ప్రజలు మాకు ఇల్లు కావాలని అడగగా ప్రతిస్పందనగా ఎమ్మెల్యే సానుకూలంగా సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రణవేణి సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మన్ బోయిన్పల్లి చంద్రశేఖర రావు, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఎంపీపీ మారు సాయి రెడ్డి కౌన్సిలర్ మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన సభల్లో పాల్గొన్న కృష్ణారావు

**సూర్య, మెట్ పల్లి టౌన్**



పట్టణంలోని పలు వార్డులో జరిగిన ప్రజాపాలన సభల్లో శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినటువంటి ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ఈ సభలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అధికారులు పారదర్శకంగా వ్యవహరించి ప్రజలకు మేలు చేసే విధంగా వ్యవహరించాలని, గత ప్రభుత్వంలో పనిచేసిన విధంగా చేస్తే కుదరదని హెచ్చరించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంటేనే ప్రజల ప్రభుత్వం అని పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడాలని, అధికారులు ఇందుకు పూర్తిగా సహకరించాలని అన్నారు. అధికారులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పని చేయాలని కృష్ణారావు కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్,మున్సిపల్ అధికారులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం,రాజోజు సదానందాచారీ, షేక్ అహ్మద్, జెట్టి లక్ష్మణ్, తుమ్మనపల్లి రాంప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.



## ముందస్తు నూతన సంవత్సర వేడుకలు

**సూర్య, మెట్ పల్లి టౌన్**

పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ %డ% పీజీ కళాశాల వారు శనివారం ముందస్తు నూతన సంవత్సర వేడుకలనూ ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఇల్లేందుల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులతో ప్రతి సంవత్సరం లాగే ఆనవాయితీగా ముందస్తు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించమని తెలిపారు. అలాగే విద్యార్థులు నూతన సంవత్సరం వేడుకలను తమ ఇళ్లల్లో శాంతియుతంగా జరుపుకోవాలని రోడ్లపై విన్యాసాలు చేయవద్దని విద్యార్థులను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.ఎన్ సంతోష్, వైస్ ప్రిన్సిపల్ రాజు, డైరెక్టర్ బండారి కమలాకర్, బత్తినిమహేందర్, ఆధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య, వీణవంక**

గణేష్ కళాకారుల సంక్షేమ సంఘం మల్లారెడ్డిపల్లి నూతన కార్యవర్గ ఎన్నిక వ్యవస్థాపకులు గోనెల సమ్మన్న అధ్యక్షతన జరిగింది. గౌరవ అధ్యక్షులుగా రాయణవేణి రాజయ్య, గౌరవ సలహాదారులుగా కొలిపాక రామస్వామి, అధ్యక్షులుగా గోనెల పెద్దులు, ఉపాధ్యక్షులుగా కొమిరె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా పూదరి రమేష్, సంయుక్త కార్యదర్శిగా రాయణవేణి సంపత్, కోశాధికారిగా దూలం నరేష్, ముఖ్య సలహాదారులుగా రాయణవేణి తిరుపతి, గోనెల పెద్ద సమ్మయ్య, కర్రె చిన్న సాయిలు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకులు గోనెల చిన్న సమ్మన్న మాట్లాడుతూ కళాకారులందరూ ఐక్యంగా ఉండి కళాకారుల సంక్షేమం కోసం పాటుపడుదామని, కళాకారుల హక్కుల కోసం పోరాడుదామని, సమాజం కోసం సేవ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి, మాజీ సర్పంచ్ ముద్దసాని సమ్మయ్య, అర్షం పోచయ్య, మాజీ ఉప సర్పంచ్ బైరెడ్డి వీరారెడ్డి, దూలం అంజి, వి6 రిపోర్టర్ బండారి రవి, కర్రె వెంకట నర్సయ్య, ముద్దసాని శ్రీనివాస్, దూలం సురేష్, గంధం సుమన్, గంధం ప్రశాంత్, గంధం నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కార్యక్రమంలో విప్ అడ్లూరిలక్ష్మణ్ కుమార్

## - రేషన్ కార్డు లేకున్నా దరఖాస్తు చేసుకోవచ్చు ప్రభుత్వ పథకాలు అందుతాయి

**సూర్య ఎండపల్లి**

మండలం లోని రాజరాంపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఇచ్చిన హామీ ప్రకారం మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ పరిధి పెంపు వంటి హామీలను అమలు చేయడం జరిగిందని, దరఖాస్తుదారుల నుండి అధికారులు పూర్తి సమాచారం తీసుకొని దానికి తగిన విధంగా దరఖాస్తును పూరించాలని,రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికి ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని, దరఖాస్తులు ఇవ్వడానికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అలాగే ప్రజా పాలన కార్యక్రమంలో ఏమైనా ఇబ్బందులతో మీ గ్రామంలో దరఖాస్తు చేసుకోకపోయినా సంబంధిత అధికారులకు లేదా తాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు



స్వీకరించాలని మరియు రేషన్ కార్డు లేకున్నా దరఖాస్తు చేసుకోవచ్చు ప్రభుత్వ పథకాలు ఖచ్చితంగా అందరికీ అందుతాయని రేషన్ కార్డు లేకపోయినా దరఖాస్తు స్వీకరించాలని అధికారులకు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులకు చెప్పారు. అలాగేకేవలం ఆరు గ్యారెంటీలకు సంబందించిన ధరఖాస్తులు కాకుండా మీ గ్రామానికి చెందిన ఎటువంటి సమస్య ఉన్న దాన్ని కూడా అధికారులకు ఇవ్వాలని అట్టి వాటిని కూడా పరిశీలిస్తామని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆకుల సంజీవరావు, తాసిల్దార్ ఉదయ్ కుమార్, స్పెషల్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ, డి పి ఆర్ ఓ భీమ్,సర్పంచ్ గెల్లు శేఖర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి,సర్పంచ్ మురళి, ఎంపిటిసి గాజుల మల్లేశం, మరియు జాడి రాజేశం ,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్, గాజులవిజయ్,రమేష్, గెల్లుశ్రీనివాస్, సంజీవ్, మహేష్, వెంకటేష్ ,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. మరియ్ను ఎండపల్లి మండలంలోనిఅంబర్ పేట గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఉదయ్ కుమార్, ఎంపిటిసి జాడి సుజాత రాజేశం, సర్పంచ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# పొలం పనుల్లో పల్లె బిజీ - పరవశించిన నేల తల్లి

**సూర్య - సుల్తానాబాద్**

యాసంగి సాగులో ప్రతి పల్లె బిజీ అయిపోయింది...చల్లటి స్వచ్ఛమైన గాలి...పచ్చని చెట్ల పై పిచ్చుకల రాగాలు....పొలాల్లో కొంగలు విన్యాసాలు.. పాటలు పాడుకుంటూ మహిళలు ఉల్లాసంగా వరీ నాట్లు వేయడం చూసి నేల తల్లి పరవశించిపోతుంది.. సౌండ్ బాక్స్ లో పాటలు వింటూ రైతన్న అలుపెరగకుండా ట్రాక్టర్ తో ఉత్సాహంగా పొలం ను దుక్కి చేస్తున్న దృశ్యం సూర్య కెమెరా కి చిక్కింది.

# వినతి పత్రం అందజేత

**సూర్య ఎండపల్లి**



మండలంలోని రాజారాం పల్లి గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్ స్ట్) జగిత్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు రాష్ట్ర కమిటీ సభ్యులు లెల్లెల బాలకృష్ణ వినతి పత్రం అందజేస్తూ, జగిత్యాల పట్టణంలోని టీ ఆర్ నగర్ గుట్ట శివారు ప్రాంతంలో సర్వేనెంబర్ 437/112/2 ప్రభుత్వ స్థలం 220 ఎకరాలలో జిల్లా వ్యాప్తంగా ఉన్న వేలాదిమంది ఇండ్లు లేని నిరుపేదల గుడిసెలు వేసుకున్నారు. ఇండ్ల స్థలాల కోసం పోరాటం చేస్తున్న ప్రజల పోరాటానికి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని అలాగే రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 58 ప్రకారం ప్రతి కుటుంబానికి 120 చదరపు గజాల స్థలం పట్టాలు ఇవ్వాలని మరియు 15 లక్షల ఆర్థిక సహాయం ఇవ్వాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వినతి పత్రం ఇస్తూవిన్నవించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ఇందూరి సులోచన, కన్వీనర్ గూగుల్ లోతు తిరుపతి నాయక్, గర్వందుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించండి

## -ఐఎన్ టియుసి నేత బి.జనక్ ప్రసాద్

**సూర్య-గోదావరిఖని:**

సింగరేణి కాలరీస్ లో పనిచేస్తున్న కార్మికుల అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్ టియుసి) సెక్రెటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ సంస్థ డైరెక్టర్లను కోరారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్ లోని సింగరేణి హెడ్ ఆఫీస్ లో సంస్థ డైరెక్టర్ లు బలరాం నాయక్, ఎన్.వి.కె.శ్రీనివాస్ ను కలిసి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ వాటిని పరిష్కరించాలంటూ వినతి పత్రం అందజేశారు. ప్రధానంగా రామగుండం ఏరియా-1, 2, 3, శ్రీరాంపూర్ ఏరియా లలో సురక్షిత మంచి నీరు కార్మికులకు వారి కుటుంబాలకు అందజేయాలని కోరారు. ఇందు కోసం రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ బెడ్ ల ఏర్పాటు కోసం గతంలో తాము చేసిన పోరాటాల ఫలితంగా రూ.20 కోట్లు మంజూరు అయినప్పటికీ, టెండర్ ప్రక్రియ ఆలస్యం కాకుండా చూడాలని సూచించారు. అదేవిధంగా సింగరేణి మెడికల్ బోర్డు లో జరిగే అవినీతిని అరికట్టేందుకు పారదర్శకంగా మెడికల్ బోర్డు నిర్వహించాలని జనక్ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట ఐఎన్ టియుసి సెంట్రల్ క్యాంపెయినింగ్ ఇంచార్జ్ వికాస్ కుమార్ యాదవ్ ఉన్నారు.

# స్కాలర్ షిప్ ధరఖాస్తులకు గడువు పొడిగింపు

**సూర్య జగిత్యాల**

2023-24 వ విద్యా సంవత్సరమునకు గాను ఎస్సి,ఎస్టీ,బిసి, ఓసి, మైనారిటీ విద్యార్థిని, విద్యార్థులు పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ లకు దరఖాస్తులు చేసుకోవడానికి గడువు తేదీ పొడగించినట్టు జగిత్యాల జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కే రాజ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 వ విద్యా సంవత్సరమునకు గాను జగిత్యాల జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు కాలేజీలలో అన్ లైన్ స్కాలర్ షిప్ ధరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 31 నుండి 2024 జనవరి 31 వరకు గడువు తేదీ పొడిగించడం జరిగిందన్నారు. కావున జగిత్యాల జిల్లాలోని కళాశాలల ప్రిన్సిపల్స్ విద్యార్థులకు తెలియచేయాలని సూచించారు. ధరఖాస్తు చేసుకొనే విద్యార్థులు ఈ పాస్ వెబ్ సైట్ ద్వారా http://telan-ganaepass. cgg.gov.in% లో అన్ లైన్ స్కాలర్ షిప్ లకై ధరఖాస్తులు చేసుకోవాలన్నారు.



# అర్హులందరికీ గ్యారంటీలను అందించాలి

## -16వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మా రాజారెడ్డి

**సూర్య -కోరుట్ల 03**

అర్హులందరికీ గ్యారంటీ పథకాలు అందించాలని కోరుట్ల మున్సిపల్ 16వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మా రాజారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ప్రజాపాలనలో భాగంగా వార్డులో ప్రత్యేక వార్డు సభను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆరు గ్యారెంటీ ల కోసం వచ్చిన వారికి దరఖాస్తు ఫారములు అందించి ,పూర్తి చేసిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అందించాలని కోరారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. వార్డు సభలలో ఆరు గ్యారెంటీల దరఖాస్తు ఫారాల కొరత ఉందని, అధికారులు దరఖాస్తులను వాడు సభలో అందరికీ అందే విధంగా ఉంచాలని కోరారు. ఈ సభలో మున్సిపల్ ఆర్వో తిరుపతి ,వార్డు సభ అధికారి జగదీశ్వర్, మహేష్, ఖదీర్, వంశీ, సౌమ్య, నరేందర్ సురేందర్ నాయక్, అజయ్, ఆర్పి పావని, అంగన్వాడీ టీచర్లు రత్నప్రభ, ప్రభ, ఆశ వర్కర్లు కంబ రాధిక, లత, సంజీవరాణి, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ లో చేరిన బి ఆర్ ఎస్, బిజెపి నాయకులు

**సూర్య కోరుట్ల రూరల్**

నాగుల పేట గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ , మరియు బీజేపీ కి చెందిన ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు మరియు 80 మంది యువకులు జువ్వడి నర్సింగరావు ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జువ్వడి నర్సింగ్రావు గారుమాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన ఆరు గ్యారెంటీల పథకాలను ఇంటింటికి చేర్చాలని ,అర్హులకు పథకాలు అందించాలని కార్యకర్తలను కోరారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, బీసీ సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ ,నాగులపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఉపసర్పంచ్ వనతాడుపుల స్వామి, నాగులమ్మ ఆలయ కమిటీ చైర్మన్ సింగిరెడ్డి నవీన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆరెల్లి వెంకట్, బోదుకం హనుమాండ్లు, జాల భూమేష్ యాదవ్, మామిడి నరసయ్య ,నూతిపెల్లి వెంకటేష్,బాపురావు బతిని నగభూసం లు పాల్గొన్నారు.





# విశ్వశాంతి లో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు

**సూర్య రాయికల్**

రాయికల్ పట్టణం లోని విశ్వశాంతి హై స్కూల్ లో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు WELCOME 2024 మరియు GOOD BYE 2023 ఆకృతిలో కూర్చోని చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నారు.ఈ వేడుకలలో ప్రధానోపాధ్యాయులు మచ్చ గంగాధర్ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం నుండి విద్యార్థిని విద్యార్థులందరూ చక్కగా చదువుల్లో రాణించి,కన్న తల్లిదండ్రులకు, పుట్టిన ఊరుకు, చదివిన పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటూ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# డిసెంబర్ 31 రోజు సాయంత్రం నుండి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

## - ఎస్.ఐ నవత

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో డిసెంబర్ 31 రోజు సాయంత్రం నుండి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులను నిర్వహించి పట్టుబడ్డ వ్యక్తుల యొక్క వాహనాలు స్వాధీనం చేసుకొని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్.ఐ నవత శుక్రవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు.డిసెంబర్ 31నాడు రాత్రి తీసుకోవలసిన జాగ్రత్తలకు సంబంధించి భద్రత, ప్రమాద నష్టనివారణ దృష్ట్యా పలు సూచనలు చేశారు.రోడ్లపై టపాసులు, మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదు. డీజే లు నిషేధించడం జరిగింది. డీజేలు సిజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బహిరంగ ప్రదేశంలో మద్యపానం నిషేధించబడింది బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి.

## ఏసిపి ఎడ్ల మహేష్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



నూతన సంవత్సరం వేడుకలను ప్రశాంత వాతావంణంలో కుటుంబ సభ్యుల మధ్య జరుపుకోవాలని పెద్దపెల్లి ఏసిపి ఎడ్ల మహేష్ అన్నారు. వేడుకలు శృతి మించితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్లపై నిర్లక్ష్యంగా అధిక వేగంతో పెద్ద శబ్దాలు చేస్తూ వాహనాలు నడుపుతూ ఇతరులకు ఇబ్బందికరంగా వ్యవహరించరాదని అన్నారు. ప్రవేట్ ఈవెంట్స్ పార్టీలకు పోలీసులు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని రకాల భద్రత చర్యలు చేపట్టినట్లు ఎసిపి తెలిపారు. డిసెంబర్ 31 సాయంత్రం నుండి డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని మైనర్ లకు వాహనాలు ఇస్తే వాహన యజమానుల మీద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ వేడుకలను ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఇంటి వద్దే ఆనందంగా గడుపుకోవాలని సూచించారు.

సూర్య
ఆదివారం 31 డిసెంబర్ 2023

# ప్రతి ఒక్కరూ 6 గ్యారంటీలను వినియోగించుకోవాలి

## - కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వడియాల సుధాకర్ రెడ్డి

**సూర్య చిగురు మామిడి....**

చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామములో శనివారం జరిగిన గ్రామ సభలో ప్రజా పాలన అభయ హస్తం 6 గ్యారంటీ కార్డుల దరఖాస్తు కొరకు గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామ సర్పంచ్ పెద్దపల్లి భవాని అరుణ్ కుమార్ తహశీల్దార్ ఈ నరేందర్ అధ్వర్యంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆభయ హస్తం ఆరు గ్యారెంటీ ల కొరకు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం వరకు గ్రామ ప్రజలు 470 దరఖాస్తులు రేషన్ కార్డుల కొరకు 14 దరఖాస్తులు అధికారులు వచ్చాయి. తాసిల్దార్ ఈ నరేందర్ మాట్లాడుతూ ప్రజా పాలన దరఖాస్తు ఏ విధంగా పూరించాలో పూర్తిగా ప్రజలకు వివరించడము ముఖ్యమంత్రి యొక్క ప్రజాపాలన సందేశాన్ని ప్రజలకు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రజా పాలనలో మహాలక్ష్మి, గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా,



చేయూత పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. పేదలకు వరం అభయహస్తం పథకాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందాలన్నారు. ప్రజాపాలన సభల్లో దరఖాస్తు ఇవ్వలేక పోయిన వారు జనవరి 6వ తేదీ తర్వాత తహసిల్దార్ కార్యాలయాల్లో అందజేసి రశీదులు పొందాలన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి నెలా మహిళలకు రూ.2500, అదేవిధంగా గ్యాస్ సిలిండర్‌ను రూ.500కు అందజేయనున్నట్లు స్పష్టం చేశారు. రైతు భరోసా పథకం ద్వారా రైతులు, కౌలు రైతులకు ఏడాదికి ఎకరానికి రూ.15 వేలు అందించనున్నట్లు వివరించారు.

గృహజ్యోతి పథకం ద్వారా ప్రతి నెలా కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత, చేయూత పథకం ద్వారా వృద్ధులకు నెలకు రూ.4వేల పింఛన, దివ్యాంగులకు రూ.6వేల పింఛన్ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ శ్రావణ్ కుమార్ సబ్ ఇంజనీర్ హరీష్ హెల్త్ డిపార్ట్మెంట్ హాజీ బాబా ఏఈఓ శ్రీనివాస్ ఏ ఈ రవి ప్రసాద్ ఏపీఎం మట్టల సంపత్ సిఆర్పి ఆంజనేయులు వెంకటేశ్వర్లు పంచాయతీ కార్యదర్శి గుండాల రాముకి గ్రామ కారాబార్ బింగి గణేష్ ఆశాలు పెద్దపెల్లి శోభ శనిగరం సుగుణ అంగన్వాడి టీచర్ మీసా శారద డీలర్ బింగి సరోజన వివోఏ తౌట్ సుజాత బుర్ర ప్రేమలత ఫీల్డ్ అసిస్టెంట్ దారి పెల్లి సాంబరాజు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి వంగర మల్లేశం మార్క రాజ్ కుమార్ రెడ్డి యాదగిరి సబ్బనీ రమేష్ సబ్బని సంపత్ వడియాల రవీందర్ రెడ్డి భూర్ల కుమారస్వామి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి

## - అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

**సూర్య, హుజురాబాద్**



ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజలు ఇస్తున్న దరఖాస్తులను స్వీకరించి అధికారులు వాటిని క్షుణ్ణంగా పరిశీలించాలని, లోపాలుంటే ప్రజలకు వివరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలో జరిగే మూడో రోజు ప్రజా పాలన కార్యక్రమాన్ని ఆయన ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పలు చోట్ల ఆయన ప్రజాపాలన శిబిరాలను సందర్శించి ప్రజలకు, అధికారులు చేసిన ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ప్రజల నుండి తీసుకుంటున్న దరఖాస్తులను ఆయన సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కాగా పట్టణంలోని వివిధ ప్రజా పాలన కేంద్రాలను వరంగల్ ఆర్డిఎంఏ రీజినల్ డైరెక్టర్ షాహిద్ మసూద్ సందర్శించి పరిశీలించారు. ప్రజా పాలన కార్యక్రమం జరుగుతున్న తీరును ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్డిఓ రాజు, ప్రత్యేక అధికారి పద్మావతి, మున్సిపల్ చైర్ పర్సన్ గందే రాధిక, వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, పలువురు కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**మూడోరోజు 4506 దరఖాస్తులు...**

హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని 30 వార్డుల్లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కేంద్రాలలో మూడోరోజు శనివారం ప్రజల నుండి 4506 దరఖాస్తులు స్వీకరించినట్లు కమిషనర్ సమ్మయ్య తెలిపారు.

# కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో ఇన్స్పెక్టర్,సబ్ ఇన్స్పెక్టర్ల బదిలీలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ కమిషనరేట్ పనిచేస్తున్న పలువురు ఇన్స్పెక్టర్,సబ్ ఇన్స్పెక్టర్లను బదిలీ చేస్తూ మల్టీ జోన్ వన్ ఐజీ తరుణ్ జోషి శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్బీలో పని చేస్తున్న ఓ. వెంకటేష్ ను కరీంనగర్ టూ టౌన్ కు, టాస్క్ ఫోర్స్ లో పనిచేస్తున్న సరిలాల్ ను కరీంనగర్ వన్ టౌన్ కు బదిలీ చేశారు. కరీంనగర్ వన్ టౌన్లో పని చేస్తున్న రవికుమార్, టూ టౌన్లో పనిచేస్తున్న రామ చంద్రరావు, తిమ్మాపూర్లో పనిచేస్తున్న ఇంద్రసేనా రెడ్డిలను మల్టీజోన్ వన్ ఐజీ కార్యాలయానికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.అలాగే

**సబ్ ఇన్స్పెక్టర్ బదిలీ**

టాస్కోర్సో పనిచేస్తున్న వంశీకృష్ణను వీణవంకకు, సీఎస్ బీ లో పనిచేస్తున్న చేరాలును ఎల్ఎండికి, కరీంనగర్ త్రీ టౌన్లో పనిచేస్తున్న రమేష్ను రామడుగు పోలీస్ స్టేషను బదిలీ చేశారు.ఎల్ఎండిలో పనిచేస్తున్న ప్రమోద్రెడ్డి, రామడుగులో పనిచేస్తున్న తిరుపతి, వీణవంకలో పనిచేస్తున్న ఆసీఫ్ మహమ్మద్ లను వీఆర్ కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



# ప్రజా పాలన కేంద్రాల పరిశీలన

## - జెడ్పిటిసి గీకురు రవీందర్

**సూర్య చిగురు మామిడి....**

చిగురుమామిడి మండలంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా దరకాస్తు కేంద్రాలను స్థానిక జడ్పిటిసి సభ్యులు రవీందర్ పరిశీలించారు. చిన్న ముల్కనూర్ గ్రామములో గ్రామ సభ సందర్భంగా జడ్పీటిసి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు అభయహస్తం పేరున ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు పరుస్తారన్నారు. ప్రభుత్వం బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిస్పక్షపాతంగా, పారదర్శకంగా చిత్త శుద్ధితో పనిజేస్తుందన్నారు. ఈనెల 28 నుండి వచ్చేనెల 6 తారీకు వరకు మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమం కొనసాగుతుందన్నారు. హుస్నాబాద్ శాసనసభ్యులు, మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గంలో పైరవీలకు తావు లేకుండా సామాన్యులకు సైతం సంక్షేమ ఫలాలు అందెట్లు చూస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి నాతు నీయాల్,ఎంపీడీవో మామిడాల నరసయ్య, తాసిల్దార్ ఇప్ప నరేందర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కలి తిరుపతిరెడ్డి, సర్పంచులు వెంకటరమణ రెడ్డి, ఎంపీటీసీ పెసరి జమున,నాయకులు చిటుమల్ల రవీందర్, దాసరి ప్రవీణ్, పూల లచ్చిరెడ్డి, ఏవో రంజిత్ రెడ్డి, డిఈ రవి ప్రసాద్, ఎంపీవో శ్రావణ్ కుమార్, పూదరి వేణు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ లో 675 కేసుల పరిష్కారం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ కోర్టు సముదాయంలో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో 675 కేసులు పరిష్కారం అయ్యాయని సీనియర్ సివిల్ జడ్జ్ డివి నాగేశ్వరరావు తెలిపారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశానుసారం లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆవేశాలకు లోను కాకుండా రాజీమార్గంతో ఆలోచిస్తే రాజమార్గం గా మారుతుందని అన్నారు. క్షణికావేశంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోకూడదని, ఆలోచించి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు పి. అలేఖ్య, జి. స్వాతి, లోక్ అదాలత్ సభ్యులు కామని సమ్మయ్య, గుర్రం శ్రీనివాస్, యత్నతి అరుణ్ కుమార్, గాయత్రి, ఏసీపీ జీవన్ రెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

# నేడు కాకతీయ కాలువ ద్వారా నీటి విడుదల

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

యాసంగి పంటకు 31 డిసెంబర్ 2023 సాయంత్రం 4.00 గంటలకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చే లోయర్ మానేరు డ్యామ్ నుండి ఆయకట్టు పరిధిలోని పంటలకు నీటి విడుదల చేయనున్నమని ఇరిగేషన్ సర్కిల్ -2 సూపరింటెండింగ్ ఇంజనీర్ పి. శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.మొదటి ఏడు రోజులు %ఎఎ% 146.00 టు 284.00 ఆయకట్టు పరిధి వరకు , తర్వాతి ఎనిమిది రోజులు 284.00 కింది ఆయకట్టుకు - ఈ విధంగా ఆన్ , ఆఫ్ పద్ధతిలో సాగునీరు ఇవ్వబడునని తెలిపారు.కావున ఆయకట్టు రైతులందరూ గమనించ వలసిన మరో విషయం ఏమనగా లోయర్ మేనేరు డ్యామ్, మిడ్ మానేరు లో గత సంవత్సరం కంటే ఈరోజు ఉన్న నీటి నిలువ తక్కువగా ఉండటం వలన మొత్తం స్టేజి 1అండ్ స్టేజి 2 యాసంగి పంటకు నీరు సరిపోయే పరిస్థితి లేకపోవటం వలన ఆయకట్టు రైతులు అరుతడి పంటలు వేసుకోవాల్సిందిగా కోరుచూ విలువైన సాగునీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకొని నీటిపారుదల శాఖతో సహకరించాలని విజ్ఞప్తి చేశారు .ప్రతి డిస్ట్రిబ్యూటరీ కి సంభందిచిన చివరి ఆయకట్టుకు నీరు సమృద్ధి గా అందే పరిస్థితి లేదు.. ఇది గమనించి రైతులు ఈ యాసంగిలో ఆరుతడి పంటలు వేసుకోగలరని కోరారు.

# శ్రీనివాస మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నగదు బహుమతులు

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థులు ఏర్పటు చేసిన శ్రీనివాస మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రథమ సంవత్సరంలో గణితంలో అధిక మార్కులు సాధించిన కె. చరిష్మా 150 /150, ఎస్ వన్య150/150, ఓ.సువిశాలు 150/150 ముగ్గురు విద్యార్థులకు1000 రూపాయల చొప్పున నగదు బహుమతి అందచేశారు. మ్యాథమెటిక్స్ శ్రీనివాస్ మెమోరియల్ ట్రస్ట్ తరపున పూర్వ విద్యార్థులు హరిప్రసాద్, కుమార్ స్వామి, రమణారెడ్డి, పి రమేష్, బి హరి ప్రసాద్,డి సత్యనారాయణ, డి భాగ్యలక్ష్మి,సౌజన్య,మహేష్ బహుకరించారు. అలాగే బైపీసీలో టాపర్ వచ్చిన శశి,కామర్స్ లో టాపర్ అభిరామ్, హిస్టరీలో టాప్ వంశీ ముగ్గురికి ఒక్కొక్కరికి రూ.500 నగతు బహుమతి అందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎ. లక్ష్మణ్ కుమార్,ఎల్ కనకయ్య, ఈయన, ఎ.ఐలయ , మనోహర్ స్వామి, భరణి, రాజమౌళి, రాజశేఖర్, రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండరు ఆవిష్కరణ

**సూర్య, చొప్పదండి**



గత నాలుగు సంవత్సరాలుగా ప్రజలను బీమా గూర్చి చైతన్య పరుస్తు వారికి భీమా పాలసీ ఇప్పించి బరోసా కల్పిస్తున్న చొప్పదండి పట్టణానికి చెందిన జివితభీమా ఏజెంట్ పూదరి అనీల్ గౌడ్ ఆధ్వర్యంలో 2024 సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ చేతుల మీదుగా ఈ క్యాలెండర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్యజీవితంలో ఊహించని సంఘటన జరిగినప్పుడు కలిగే నష్టాన్ని కుటుంబం ఎదుర్కొనేందుకు ఎల్ఐసి పాలసీ ఉపయోగపడుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో ,చంద్రన్న ,బత్తిని రంజిత్, బుర్ర సంపత్, నాగార్జున, వెంకటేష్,ఎడ్ల సురేష్ ,ముద్దం చందు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన' ను సద్వినియోగం చేసుకోవాలి

## - దరఖాస్తుల స్వీకరణ పరిశీలించిన జువ్వాడి

**సూర్య మల్లాపూర్**



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు చేరువయ్యేందుకు నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని అర్హులైన ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంతో పాటు రాఘవపేట్, మొగిలిపేట్ గ్రామాల్లో శనివారం ప్రారంభించిన ప్రజాపాలన కార్యక్రమంలోని దరఖాస్తుల స్వీకరణ ను పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ప్రతీ వినతిపత్రాన్ని స్వీకరించాలని, అప్లికేషన్ ఫామ్ ల కొరత ఏర్పడకుండా ఉండేందుకు ముందస్తుగానే ఎక్కువ మొత్తంలో అందుబాటులో వుంచాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రాజశ్రీనివాస్, ఎంపివొ జగదీష్, ఎంపీపి కాటిపెల్లి సరోజన, జడ్పిటీసి సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటీసి లు ఆకుతోట రాజేష్, మరిపెల్లి సత్తమ్మ, గడ్డం శ్రీనివాస్ రెడ్డి ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వేడుకల పేరుతో ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు

**- జిల్లా వ్యాప్తంగా పటిష్ట పోలీస్ బందోబస్త్ తో పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు. - జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్.**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ జిల్లా పరిధిలోని ప్రజలు ప్రశాంత మైన వాతవరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరిగి ందని తెలిపారు. నూతన సంవత్సర వేడుకల సందర్బంగా జిల్లా పోలీస్ యంత్రాంగం మొత్తం ముఖ్యంగా క్యూఆర్టి, స్పెషల్ పార్టీ, సిసిఎస్, స్పెషల్ బ్రాంచ్, ఐటీ సెల్ టీం, షీ టీం, బృందాలతో పటిష్ట బందోబస్త్ మద్య ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తామన్నారు. ఈ నూతన సంవత్సర వేడుకుల సందర్బంగా ఎర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు తీసుకోవాలని సూచించారు. పోలీసుల అధ్వర్యంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనీఖీలు నిర్వహించబడుతాయని, ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసుకునే కార్యక్రమాలు రాత్రి పన్నెండున్నర గంటల వరకు పూర్తి కావాలనీ, టపాసులు, మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదని డీజే లు నిషేధమని, వినియోగిస్తే సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తామన్నారు..మద్యం మత్తులో వాహ నాలు నడపడం నేరం, వాహనాలు ఇష్టాను సారంగా వేగంగా నడిపితే కేసులు నమోదు చేయడంతోపాటు జైలు శిక్ష విధించబడుతుందనీ తెలిపారు. ఇల్లు, ప్రవేట్ ఆస్తులపై, వీధి దీపాల పై రాళ్లు వేయడం, అద్దాలను పగలగొట్టడం, మహిళలను ఇబ్బంది పెట్టిన, అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం, నిషేదిత డ్రగ్స్, గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ, మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని, వారి వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే వారి సంరక్షకుల పైన కేసులు నమోదు చేస్తామని కఠిన హెచ్చరికలు జారీ చేశారు.



అంక్షలను ఎవరైన అతిక్రమించిన, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్‌కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబ డుతాయని, ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించ ుకోవాలని ఎస్పీ ప్రజలకు సూచించారు. 2024 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ, జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు

# నూతన సంవత్సర వేడుకల్లో ఇంటికే పరిమితం కావాలి

**- బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు**
**- వాహనా తనిఖీల్లో పట్టుబడితే జైలుకే..**
**- మండల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు**
**- కోనరావుపేట ఎస్సై ఆంజనేయులు**

**సూర్య కోనరావుపేట**



డిసెంబర్ 31 సందర్భంగా కొనరావుపేట మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని కోనరావుపేట ఎస్సై డి ఆంజనేయులు అన్నారు. మండలంలో స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేయడం జరుగుతు%శీ%దని అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరకిన బైక్ లను సీజ్ చేయడం జరుగుతుందని, మైనర్లకు బైక్ ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరగుతాయని, తల్లిదండ్రులు మైనర్ పిల్లలకి బైకులు ఇవ్వవద్దని అన్నారు.మైనర్లు పట్టుపడితే బైక్ లు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని అన్నారు. యువత బైక్ లపై ట్రిపుల్ రైడింగ్ గానీ రాష్ డ్రైవింగ్ గానీ చేసి ప్రమాదాల బారిన పడకూడదని కోరారు. బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఈ నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యులతో ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షింస్తూ మండల ప్రజలందరికీ పోలీస్ శాఖ తరుపున నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.

# నూతన సంవత్సర ఈవెంట్స్ కి అనుమతి తప్పనిసరి

**- ఎస్ ఐ బి రాజేష్**

**సూర్య చిగురు మామిడి**



చిగురుమామిడి మండలంలోని ప్రతి గ్రామంలో డిసెంబర్ 31, నూతన సంవత్సర సందర్భంగా నిర్వహించే ఈవెంట్స్, ప్రైవేటు పార్టీలకు జనసమూహాలుగా ఏర్పడి నిర్వహించు ఎటువంటి కార్యక్రమాలకైనా అనుమతి లేకుండా డీజే లను వాడినట్లయితే తగిన చర్యలు తప్పవని కరీంనగర్ కమిషనరేట్ వ్యాప్తంగా ముందస్తు అనుమతులు తప్పనిసరని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి, ఐ.పి.ఎస్. మంగళవారం తెలిపారు. ఎవరైనా ఇటువంటి కార్యక్రమాలు గాని,పార్టీలు గాని, ముందస్తు అనుమతులు లేకుండా నిర్వహించిన, చట్ట వ్యతిరేక, అసాంఘీక కార్యకలాపాలు, ప్రజా శాంతికి భంగం కలిగించే చర్యలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం చాలా కఠినంగా వ్యవహరించడంతోపాటు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పై విషయాన్ని దృష్టిలో ఉంచుకొని కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని ప్రజలు ప్రశాంత వాతావరణంలో చట్ట పరిధిలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని చిగురు మామిడి ఎస్సై బి రాజేష్ సూచించారు.

# ఆనందోత్సాహాల మధ్య ఫ్రెషర్స్ డే వేడుకలు

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సర విద్యార్థులు ఫ్రెషర్స్ డే వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తాము చదువుకుంటున్నప్పుడు కళాశాలలోని అన్ని వసతులను ఉపయోగించుకోవాలని అన్నారు. ఇంజనీరింగ్ లోని ఏ విభాగం నుండి చదువుకునే విద్యార్థి అయినా ఆయా అంశాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. మనం చదివే సబ్జెక్టు పట్ల పూర్తి జ్ఞానం నేర్చుకోవాలని అన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. ఈశ్వరయ్య మాట్లాడుతూ నైపుణ్యం ఉన్న విద్యార్థికి ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ఉన్నత విద్యా అవకాశాలు ఉంటాయని, విద్యార్థి నైపుణ్యము పెంపొందించుటకు ప్రయత్నించవలనని, ప్రాక్టికల్స్ చేస్తున్నప్పుడు విషయ పరిజ్ఞానం నేర్చుకొని ఎన్నోవేటివ్ ప్రాజెక్ట్స్ చేయడం వలన విద్యార్థికి నైపుణ్యం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇమానిటీస్ అండ్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ వి. రాజేశ్వర రావు, అధ్యాపకులు కిరణ్, రామకృష్ణ, శంకరయ్య, గౌరీ పుండలిక్, డాక్టర్ అనిల్, డాక్టర్ ఎంవి. సతీష్ కుమార్, డాక్టర్ బి. రమేష్, డాక్టర్ వి. రాజేశ్వర రావు, రిజిస్టర్ పీ. వెంకటయ్య, జి. మల్లయ్య, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# తాటి చెట్టు పై నుండి పడి తీవ్ర గాయాల పాలైన గీత కార్మికుడు

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండలంలోని రాచపల్లి గ్రామంలో శనివారం సాయంత్రం పంజాల సమ్మయ్య అనే గీత కార్మికుడు తన వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి కల్లు తీసే క్రమంలో ప్రమాదవశాత్తు చెట్టు పై నుండి కింద పడి తీవ్ర గాయాల పాలైనాడు. వెంటనే అప్రమత్తమైన తోటి గీత కార్మికులు 108 వాహనాన్ని రప్పించి హుటాహుటిన కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్ల పరీక్షల అనంతరం అతని కాలు ఫ్యాక్చర్ అయిందని అంతేకాకుండా వెన్నెముక భాగంలో గాయాలు కాగా సర్జరీ చేయాలన్నారని కుటుంబ సభ్యులు తెలిపారు.

# చందుర్తి లో ఘనంగా విజయోత్సవ ర్యాలీ

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలో వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ విజయం సాధిస్తూ ప్రభుత్వ సేఫ్ విప్పుగా నియామకం కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ విజయోత్సవ ర్యాలీ శనివారం రోజున ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన ప్రజలను ప్రతి ఒక్కరిని కలుస్తూ పలకరింపులు చేస్తూ మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ బస్టాండు నుండి గచ్చుబావి మీదుగా రాజీవ్ గాంధీ బస్ స్టాండ్ వరకు విజయోత్సవ ర్యాలీ డప్పు సప్పుల్లా మధ్య నిర్వహించారు ఈ కార్యక్రమంలో చందుర్తి జెడ్పిటిసి నాగం కుమార్ చందుర్తి మాజీ జెడ్పిటిసి పొద్దుపొడుపు లింగారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి సీనియర్ నాయకులు గొట్టే ప్రభాకర్ చిలుక త్రిభువన్ మర్రి లక్ష్మణ్ మర్రి దేవుడు మల్లేశం భీమరాజు కనకరాజు మండలానికి చెందిన సీనియర్ నాయకులు కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# అయ్యప్ప పడిపూజ మహోత్సవం

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండల పరిధిలోని అంబాల్ పూర్ లో శ్రీ అయ్యప్ప స్వామి దివ్య పడిపూజ మహోత్సవంని మడ్డి సదానందం స్వగృహంలో ఘనంగా గడ్డం నారాయణ గురు స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి కి వేదమంత్రాలతో ఉత్సవాన్ని ఘనంగా పూలు, పండ్లతో పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ పుణ్య కార్యక్రమంలో కుమార్, విష్ణువర్ధన్ గౌడ్, కన్నయ్య స్వామి, మండలంలోని అయ్యప్ప స్వాములు, మహిళలు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్వరలతో భక్తిశ్రద్ధలతో తన్మయం చెందారు.

# నేటి నుండి శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణంలోని ఇటిక్యాల రోడ్డు వెంబడి స్వయంభుగా వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం నుండి ప్రారంభం కానున్నాయి.ఈ వార్షిక మహోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామివారికి పంచామృతాభిషేకాలు ప్రత్యేక హోమ కార్యక్రమాలు సోమవారం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించనున్నారు.అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేస్తున్నారు.ఉత్సవాల కార్యక్రమాల సరళిని వార్డు కౌన్సిలర్ కల్లెడ సునీత ధర్మపురి,రాయికల్ మాజీ సర్పంచ్ మచ్చ నారాయణ,విశ్వశాంతి విద్యాసంస్థల అధినేత మచ్చ గంగాధర్,ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు పర్యవేక్షించారు.

# శంకరపట్నంలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండల కేంద్రంలో శనివారం కేశవపట్నం ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని వాహనదారులకు ఎస్ఐ పాకాల లక్ష్మణ్ రెడ్డి హెచ్చరించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే భారీ జరిమానాతో పాటు కేసు నమోదు చేసి జైలు శిక్ష పడే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు.